PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER DESOBHARAKA K. NAGESWARA RAO

Regd. No M 418

మదరాసు సోమవారం 26-12-1966 ★★★ THE ANDHRA PATRIKA 6 పుటలు 10 పైసలు (విమానంద్వారా 14 పైసలు)

నంపుటం 58 సంచిక 262

* ఆంధ్ర సచిత్ర వారపత్రిక *
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
ప్రతివారం తప్పక చదవండి!

ఆయుర్వేదౌషధములు
శాస్త్రీయముగాను నమ్మకముగాను తయారుచేయు సంస్థ
వేంకటేశ్వర ఆయుర్వేదౌషధాలయము
చీరాలవాడు
ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరిజిల్లా,
ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు ఎజన్సీలు కలవు
బ్రాంచి- 501 మింట్ స్ట్రీట్, మద్రాసు-3.

భారతదేశానికి ఆహారధాన్యాల సహాయానికి అమెరికా జరిగిన కొత్త ఒప్పందంలో కేంద్రప్రభుత్వం ఆర్థికమంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. భగవాన్‌దాస్, అమెరికా రాయబారి శ్రీ ఛెస్టర్ బవుల్స్ ఈ నెల 23 న సంతకాలు చేశారు.

అమృత్‌సర్‌లో 48 గంటల కర్ఫ్యూ: పతేసింగ్

ఆత్మాహుతి సంకల్పం దృష్ట్యా అమలు

ఢిల్లీలో చవాన్ ప్రభృతులతో పంజాబ్, హరియానా నాయకుల సమాలోచనలు

అమృత్‌సర్, డిసెంబర్ 25

అమృత్‌సర్ పట్నంలో నేటి ఉదయం 10 గంటలనుంచి 48 గంటలు కర్ఫ్యూ విధిస్తూ అధికారులు ఉత్తరువులు జారీ చేశారు.

ఇదిలా ఉండగా పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గురుముఖ్ సింగ్ ముసాఫిర్, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు గ్యానీజైల్ సింగ్, యీ ఉదయం ఢిల్లీలో దేశీయాంగమంత్రి శ్రీ వై బి చవాన్‌ను కలుసుకొని రాష్ట్ర పరిస్థితినిగురించి చర్చలు జరిపారు

అమృత్‌సర్‌లోవిధించిన కర్ఫ్యూ, సర్క్యులర్‌రోడ్డు దాని పరిసరాల్లో గూడా అమలు జరుగుతుంది.

అమృత్‌సర్ జిల్లా మెజిస్ట్రేట్ శ్రీ కుల్వంత్ సింగ్, వేడొక ప్రకటన చేస్తూ సంత్ పతే సింగ్ కొనసాగిస్తున్న నిరాహారదీక్ష ఆయన తలపెట్టిన ఆత్మాహుతం సందర్భంలో అల్లర్లు, గందర గోళాలు చెలరేగకుండా చూచుటం కోసం యీ కర్ఫ్యూ విధించటమయిందన్నారు.

అవతల న్యూఢిల్లీలో పంజాబ్‌ముఖ్యమంత్రి శ్రీముసాఫిర్ ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుడు జైల్‌సింగ్, దేశీయాంగమంత్రినికలుసుకున్న అనంతరం, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజును కూడా దర్శించారు సంత్ పతేసింగ్ తలపెట్టిన ఆత్మాహుతి మూలంగా ఏర్పడగల పరిస్థితిని గురించి, యీ దృష్ట్యా రాష్ట్రప్రభుత్వం చేసిన కట్టుదిట్టాలను గురించి పంజాబ్ నాయకులు, యీ ఉభయులకు నివేదిస్తున్నట్లు తెలుస్తున్నది

వీరు శ్రీ కామరాజును కలుసుకున్నప్పుడు పంజాబ్ మంత్రులు శ్రీ ప్రేమ్‌సింగ్‌ప్రేమ్, శ్రీ సత్‌పాల్ మిటల్ గూడా హాజరుగా ఉన్నారు.

పిమ్మట పంజాబ్ నాయకులు, హర్యానా ముఖ్యమంత్రి శ్రీ భగత్ దయాల్‌శర్మను గూడా కలుసుకున్నారు

పంజాబ్, హర్యానా నాయకులు ఉభయులూ యిప్పుడు దేశీయాంగమంత్రి శ్రీ చవాన్‌ను కలుసుకొని శ్రీ చవాన్ పార్లమెంటులో చేసిఉన్న ప్రకటనకు అనుగుణంగా ఒక పరిష్కార మార్గాన్ని రూపొందించేందుకు ప్రయత్నం చేస్తారు

పంజాబ్ నాయకులు నేడు 11 గంటలకే అమృత్‌సర్ వెళ్లాలని మొదట్లో అనుకున్నారు కాని తరువాత మళ్లీ యీ ప్రయాణాన్ని సాయంత్రానికి వాయిదా వేసుకున్నారు

సెల్యూకస్ కట్టిన పట్టణం

డెమాస్కస్, డిసెంబర్ 24

పూర్వం సిరియాలో 'లవామీ' అనే పట్టణం వుండేది దీనిని 3వ సెల్యూకస్ క్రీస్తుకుపూర్వం 226—222 ప్రాంతంలో నిర్మించారు ఆయన ప్రాచ్యదేశపు స్త్రీని పెండ్లాడాడు ఆమె పేరు లవామీ ఆమె పేరు మీదుగానే ఆ పట్టణం నిర్మించబడింది

1152 దాకా ఈ పట్టణం బాగానేవుంది అయితే ఆ సంవత్సరంలో భూకంపంవచ్చి ఆ పట్టణం అంతర్ధానమైపోయింది ఇప్పుడు బెల్జియన్ పురాతత్వవేత్తలు సాగిస్తున్న త్రవ్వకాలమూలంగా అది బయట పడింది

ఈ పట్టణం మధ్యసిరియాలో వోరెంటెస్ నదిఒడ్డున వుంది. క్రీ శ 520 లో దీనిని అరబ్బులు జయించారు ఇప్పటి త్రవ్వకాలలో ఈ పట్టణంలో కొంతభాగాలు బయట పడ్డాయి ఇంకా ఇతరభాగాలు బయట పడుతున్నాయి ఈత్రవ్వకాలమూలంగా అనేకమైన గుడులు, గోపురాలు ఈ పట్టణంలో వున్నట్లు తెలియవస్తున్నది

దానాంగ్ వద్ద విమానప్రమాదం: 12 మంది మృతి

సైగాన్, డిసెంబర్ 25:

అమెరికా టర్బో జెట్ విమానమొకటి దానాంగ్ సమీప గ్రామంలో శనివారం నాడు కూలిపోయిన కారణంగా కనీసం 125 మంది మృతిచెందారని, మరో 42 మంది గాయపడ్డారని తెలుసున్నది.

నాలుగు ఇంజన్‌లు గల యీ విమానంలో ప్రేలుడు పదార్థాలున్నాయనుకొంటున్నారు. వైమానికులు నలుగురూ మరణించారు. ప్రమాద వివరాలు అందుతున్నకొద్దీ మృతుల సంఖ్య పెరగవచ్చునని సాధికారంగా తెలియవచ్చింది.

విమానంపడిన గ్రామంలోని పూరిళ్ళు ఇంకా - ప్రమాదం జరిగిన 15 గంటల తర్వాత కూడా - ధూమశిఖలను ఎగజిమ్ముతున్నాయి. అందుచేత సే విమానంలో ప్రేలుడు పదార్థాలు వున్నాయనుకొంటున్నారు.

అనావృష్టికి గురియైన మనదేశ ప్రజలకు తోడ్పడండి.
విత్తనాలను పదకు రూపంలోకాని, పశు రూపంలోకాని
ప్రధానమంత్రి కరువుసహాయక నిధి
అసిస్టెంట్ సెక్రటేరియట్, రాష్ట్రపతిభవన్
న్యూ ఢిల్లీ—4 కు పంపండి
DA—66/F 1

కావలి లోక్‌సభ స్థానానికి శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి

రాష్ట్ర స్వతంత్రపార్టీ నిర్ణయం: మరికొన్ని స్థానాలకు అభ్యర్థుల నియామకం

విజయవాడ, డిసెంబరు 25

ఈపర్యాయ ఎన్నికలలో విజయావకాశాలు తగినంతగా లేని నియోజకవర్గాల నుండి పార్టీ అభ్యర్థులను నిలబెట్టకూడదని, గత రెండురోజులుగా అక్కడ సమావేశమైన ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ పార్లమెంటరీ బోర్డు తీర్మానించింది.

శ్రీ గొతు లచ్చన్న సమావేశానికి అధ్యక్షత వహించారు.

స్వతంత్రపార్టీ నిర్ణయించిన అభ్యర్థిని, పార్టీ లేదా ఇండిపెండెంటు బలపరుస్తున్నదీ సమపార్టీ మండి వున్నట్లైతే సమాచారం అందేవరకు ఇతర పార్టీలకుగాని వ్యక్తులకుగాని బలపరుస్తామని మాట ఇవ్వవద్దని పార్టీ సభ్యులు పార్లమెంటరీ బోర్డు కోరింది.

కావలి పార్లమెంటరీ నియోజకమునకు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారిని, మిరియాలగూడా పార్లమెంటరీ నియోజకమునకు శ్రీ సి. డి. నాయుడును నామినేటు చేయాలని, గూడా పార్లమెంటరీ బోర్డు నిశ్చయించింది

సికింద్రాబాద్, నంద్యాల, ఖమ్మం, మెదక్ జిల్లా పేట, మహబూబ్‌నగర్ పార్లమెంటరీ నియోజకవర్గాలకు తగిన అభ్యర్థులను అన్వేషించి సిఫార్సు చేసే అధికారమును పార్లమెంటరీ బోర్డు శ్రీ లచ్చన్నకు ఇచ్చారు మరో 19 శాసనసభ స్థానాలకు అభ్యర్థులను సిఫార్సు చేయుటకు ఇతర నాయకులకు అధికారము ఇచ్చారు

గుంటూరు జిల్లా
మాచర్ల కె కోటయ్య
నల్గొండ జిల్లా
సూర్యాపేట పి ప్రసంగి.
హుజూర్‌నగర్ కె. నాగభూషణరావు.
నక్రేకల్లు పి మురహరిగుప్తా
మిర్యాలగూడా యం జోగయ్య.
తుంగతుర్తి. బి లక్ష్మారెడ్డి
కరీంనగర్ జిల్లా
వేరేళ్ల యం జె మాణిక్యారావు.
మైదారం యం అనంతరావు.
సిరిసిల్ల గోవర్ధన్‌యాదవ్.
ఖమ్మం జిల్లా
మధిర సి. దామోదరరెడ్డి.

తెలంగాణా ప్రాంతంలో మరో 19 నియోజకవర్గాలకు అభ్యర్థులను అన్వేషించి సిఫార్సు చేసే అధికారమును పార్లమెంటరీ బోర్డు శ్రీ లచ్చన్నకు ఇచ్చారు మరో 19 శాసనసభ స్థానాలకు అభ్యర్థులను సిఫార్సు చేయుటకు ఇతర నాయకులకు అధికారము ఇచ్చారు

కుటుంబం మొత్తం హత్య

సేలంజిల్లా గ్రామంలో దారుణ సంఘటన

సేలం, డిసెంబర్ 25 :

ఇక్కడకు 15 మైళ్లదూరంలోనున్న ఎడంగన్‌శాలై గ్రామంలో ఒక కుటుంబంలోని ఐదుగురు సభ్యులు అతి దారుణంగా హత్య గావించబడినవార్త నిన్న యిక్కడకు అందింది.

ఈనెల 21 వ తేదీ అర్ధరాత్రి కర్రలు, ఈటెలు ధరించి 13 మంది యీకుటుంబం వారు నివసిస్తున్న ఇంటిపై దాడిచేశారని, ఆ కుటుంబంలో ఐదుగురిని అతి దారుణంగా ఈటెలతో పొడిచి హత్య చేశారని యీవార్త తెలుపుతోంది

ఒక స్త్రీమాత్రం తన చిన్నబిడ్డను చంకలో వేసుకొని, బయటకు పారిపోయి వచ్చింది, వెంటనే పోలీసులకు ఫిర్యాదుచేసింది. ఈపదముగ్గురిపైనా పోలీసులు హత్యానేరం ఆరోపించి కేసు నమోదు చేశారు.

భూమి విషయమై వచ్చిన తగాదాయే యీ దురంతానికి కారణమని తెలుస్తోంది.

పతేసింగ్ కోర్కెలకు తారాసింగ్ మద్దతు

ఉభయవర్గాల అంగీకారం: హుకుమ్‌సింగ్ దౌత్యం విఫలం: పోలీసుల కట్టుదిట్టాలు

అమృత్‌సర్, డిసెంబర్ 25 :

సంత్ పతేసింగ్ కోర్కెల విషయంలో అకాలీదళంలోని సంత్‌పతేసింగ్, మాస్టర్ తారాసింగ్ వర్గాలమధ్య సమాధానం కుదిరిందని తారాసింగ్ వర్గానికి చెందిన ప్రతినిధి ఒకరు తెలియజేశారు

మాస్టర్ తారాసింగ్ నాయకత్వంలోని అకాలీదళం అధ్యక్షుడు శ్రీ భూపేందర్ సింగ్, రాష్ట్రాధ్యక్షుడు విలేఖరులతో మాట్లాడుతూ తమవర్గం, సంత్‌పతేసింగ్ కోర్కెలను పూర్తిగా బలపరుస్తున్నదని అన్నారు

సంత్‌వర్గానికి చెందిన అకాలీదళంప్రధాన కార్యదర్శి శ్రీ హరచరన్‌సింగ్ పానియారా యింతకుముందు శ్రీ భూపేందర్‌సింగ్‌తో చర్చలు జరిపారు

శ్రీ భూపేందర్‌సింగ్ నిన్న సాయంత్రం సువర్ణదేవాలయం ఆవరణలోని మంజీసాహిబ్ వద్ద ఒక బహిరంగసభలో ప్రసంగించారు

ఇదిలా ఉండగా నగరంలో నిన్న కొన్ని ప్రాంతాల్లో హర్తాల్ జరిగింది ప్రభుత్వం, భద్రతా చర్యలను పటిష్టంచేసే సందర్భంలో నగర పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేకంగా ఆజమాయిషీ విభాగం ఏర్పాటానిని నెలకొల్పింది

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గుర్‌ముఖ్ సింగ్ ముసాఫిర్ జిల్లా అధికారులతో శాంతి భద్రతల పరిస్థితిని గురించి చర్చలు జరిపారు.

మాస్టర్ తారాసింగ్ వర్గానికి చెందిన అకాలీదళం జిల్లాకేంద్రాలు, సంత్‌పతేసింగ్ నిరాహారదీక్ష ఫలితంగా ఏర్పడ్డ పరిస్థితిని గురించి యిక్కడ ప్రధాన కార్యాలయంవద్ద మూడుగంటలసేపు చర్చలు జరిపారు

పరిస్థితిలోవచ్చే పరిణామాల దృష్ట్యా అవసరమని భావించిన చర్యలు తీసుకోడానికి యీ సమావేశం భూపేందర్‌సింగ్‌కు అధికారం యిచ్చింది

హుకుమ్‌సింగ్ దౌత్యం విఫలం సంత్ పట్టుదల

న్యూఢిల్లీ, డిసెంబర్ 25

సంత్‌పతేసింగ్ దీక్షను విరమింపజేయటంకోసం, లోక్‌సభ సభాపతి శ్రీ హుకుమ్‌సింగ్ నిన్న అమృత్‌సర్ వెళ్లారు అయితే చండీఘర్ విషయంలో సంత్ పట్టుదలగా ఉన్నందువల్ల శ్రీ హుకుమ్‌సింగ్ దౌత్యం విఫలమైనట్లు కనిపిస్తుంది ఈ ఉదయం పంజాబ్, హర్యానా ముఖ్యమంత్రులు కలుసుకొన బోతున్నందువల్ల కొంత ఆశ కనిపిస్తున్నది

అమృత్‌సర్‌నుంచి రాత్రి తిరిగివచ్చిన శ్రీ హుకుమ్‌సింగ్ విలేఖరులతో మాట్లాడుతూ, తాను ఎలాంటి పరిష్కారమార్గాన్ని సూచించలేదనీ, తిరిగి అమృత్‌సర్ వెళ్లాలనిగానీ, లేక యీ విషయమై ప్రధానమంత్రిని లేదా దేశీయాంగమంత్రిని చూడాలనిగానీ లేదని తెలియచేశారు

దిలావుండాగాసంత్‌పతేసింగ్, తనస్థానే దళం అధ్యక్షుడుగా అకాలీదల్ సీనియర్‌ఉపాధ్యక్షుడు శ్రీ మోహన్‌సింగ్ టూర్‌ను నియమించారు శ్రీ టూర్ ప్రస్తుతం కైదులో ఉన్నారు

తారాసింగ్ వర్గీయులు పలువురి అరెస్టు

అమృత్‌సర్, డిసెంబర్ 25 :

శాంతికి భంగం వాటిల్లవచ్చునన్న భయంతో పోలీసులు యీ ఉదయం, మాస్టర్ తారాసింగ్ వర్గానికిచెందిన పలువురునాయకులను అరెస్టు చేశారు ఇప్పటి యిన్నవారిలో శిరోమణి అకాలీదళం అధ్యక్షుడు గ్యానీ భూపేందర్‌సింగ్, నగర అకాలీజత అధ్యక్షుడు సర్దార్ పూరన్ సింగ్ జోష్ ప్రభృతులు ఉన్నారు.

పతేసింగ్ నిరాహారదీక్ష సందర్భంలో నిన్న సాయంత్రంవరకు 1927 మందిని పోలీసులు అరెస్టు చేశారు

పూనా, డిసెంబర్ 26

శ్రీ శంకరాచార్య వారి యొక్క సంత్ పతేసింగ్‌యొక్క ప్రాణాలు కాపాడ వలసినదిగా కోరుతూ సంస్థయు వాయుకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ ప్రధానమంత్రికి దేశీయాంగమంత్రికి విజ్ఞప్తి చేశారు

గోవధ నిషేధంపై ఢిల్లీ చర్చలలో ప్రతిష్టంభనం

న్యూఢిల్లీ, డిసెంబర్ 25.

గోవధ నిషేధం సమస్యపై ప్రభుత్వానికి, అఖిలపక్ష గోసంరక్షక సమితి ప్రతినిధులకు జరిగిన చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడినట్లు తెలుస్తోంది.

ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికృష్ట్యా, తాము ప్రారంభించిన దేశవ్యాప్తి ఉద్యమం విరమించబడదని ప్రతినిధివర్గం సభ్యుడొకరు అన్నారు.

రాష్ట్రపతి విజ్ఞప్తికి సానుభూతి పూర్వకమైన సమాధానం: పూరీ శంకరాచార్యుల ప్రకటన

పూరీ, డిసెంబర్ 25

గోవధను నిషేధించాలని కోరుతూ తాను ప్రారంభించిన నిరాహార దీక్షను విరమించవలసినదిగా రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చేసిన విజ్ఞప్తికి "సానుభూతి పూర్వకంగా సమాధానం యిస్తానని పూరీశంకరాచార్యుల వారు తెలియ జేశారు.

'సానుభూతిపూర్వకమైన సమాధానమంటే ఏమిటో అయన విడిగించలేదు

అయితే పతేసింగ్ కోర్కెలను ఒకదాతరువాత ఒకదానినిబంగీకరించటంద్వారా ఆత్మాహుతి చేసుకుంటానంటున్న సంత్ పతేసింగ్ బెదిరింపులకు లొంగిపోయినందుకు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీని విమర్శిస్తూ మూటైన పదాలతో శ్రీ శంకరాచార్యులవారు ప్రధానికి లేఖ వ్రాశారు

ప్రభుత్వం దివ్యర్జన్యానికి లొంగిపోయిందనటానికి ఆంధ్ర, మహారాష్ట్ర, పంజాబీ సుభారాష్ట్రాలు సజీవ మైన నిదర్శనం అని అయన అన్నారు

శాసనం ద్వారా నిరాహారదీక్షలను నిషేధించే సమస్య

మంత్రి పారక్ వివరణ

కోయంబత్తూరు, డిసెంబర్ 25

శాసనంద్వారా నిరాహారదీక్షలను, ఆత్మాహుతి సంకల్పాలను నిషేధించే విషయమై కేంద్రప్రభుత్వం యింతవరకు నిర్ణయించలేదని న్యాయశాఖామంత్రి శ్రీ జి. ఎస్ పారక్ నేడిక్కడ అన్నారు

మద్రాసునుండి ఉదకమండలం వెళుతూ శ్రీ పారక్ విమానంలో యిక్కడకువచ్చారు

పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ, యీ నిరాహారదీక్షలకు, ఆత్మాహుతి సంకల్పాలకు వ్యతిరేకంగా దేశంలో ప్రజాభిప్రాయం రోజురోజుకు బలపడుతోందనీ, అందువల్ల వీటిని నిషేధిస్తూ, శాసనం తీసుకురావలసిన అవసరం వుండకపోవచ్చునని శ్రీ పారక్ అన్నారు

ప్రజాస్వామ్యంలో యీవిధమైన "అసమ్మతి" ప్రదర్శనలను అవఖ్యాతి చేయడానికి తగినంత బలమైన ప్రజాభిప్రాయం దేశంలో రావాడ ఉన్నదని అయన వివరించారు.

తమిళనాడ్ జనసంఘం తీర్మానం

మధురై డిసెంబర్ 25

గోవధను పూర్తిగా నిషేధించాలని కోరుతూ తమిళనాడ్ జనసంఘంవారి 3 దినాల సమావేశం నిన్న మదురైలో ఆమోదించింది



బాంకాక్ క్రీడలలో విజయంపొంది దేశం తిరిగివచ్చిన భారత్ హాకీ జట్టుకు పాలం విమానాశ్రయంలో పౌరులు ఘన స్వాగతమిచ్చారు



అత్యంత నేర్పు గల
ఉత్తమ-శిల్పనైపుణ్యం
అట్టిది
గ్వాలియర్ సూటింగ్
ఏడాది పాడుగునా
ధరించుటకు మంచిది
NPS/GR/208
పట్టు అంచులో నేయబడిన 'GWALIOR SUITING' మార్కుకొరకు చూడండి. అదే మీకు గ్యారంటీ.

* దినఫలం *

26-12-1966 సోమవారం
ఈ సం 1888 పుష్యమాసం 25

సూతన వ్యవహారాలకు

డిశంబరు 26 సోమవారం—తిథి మంచిది కాదు నక్షత్రం మంచిది 27 మంగళవారం—తిథి మంచిదికాదు మధ్యాహ్నం గం 1—34 వరకు నక్షత్రం మంచిది తరువాత మంచిదికాదు

ప్రయాణాలకు

డిశంబరు 26 సోమవారం—తిథి మంచిది కాదు మధ్యాహ్నం గం 1—39వరకు నక్షత్రం సామాన్యం (వర్ధమానయోగం మంచి) తరువాత మంచిది)ఆనందయోగం మంచిదిది 27 మంగళవారం—తిథి మంచిదికాదు. మధ్యాహ్నం గం. 1—34 వరకు నక్షత్రంమంచిది (రాక్షసయోగం మంచిదికాదు) తరువాత మంచిదికాదు (వరయోగం మంచిదికాదు) (వర్జ్యము, దుర్ముహూర్తమును గమనించ వలెను)

జన్మదినఫలం

డిశంబరు 26—వృత్తివ్యాపారాల్లో సాటి వారితో పోటీ పెరగడం వలన మీకార్యక్రమాలనుమార్చుకోవలసి వస్తుంది కాని మొత్తం మీద సంవత్సరాంతానికి తగినంత అభివృద్ధిని సాధించగలరు సహాసముతో కూడిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి రావలసిన డబ్బు సమయానికి అందక పోవడం వలన యిబ్బంది కలుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరిగినా , మీకాపునీ అధికారులు గుర్తించ గలరు ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

మేషం :

అవసరానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి వస్తుంది. ఉద్యోగంలో గౌరవ ప్రాప్తులు బాగా ఉంటాయి ప్రయాణాలువాయిదా చేయడం మంచిది. వృత్తిలో నూతనవ్యవహారాలు లభిస్తాయి ఆశ్వినీ నక్షత్రజాతకులకు మిశ్రమం వారికంటే ఉదయం బాగా ఉంటుంది.

వృషభం :

వృత్తివ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు బంధుమిత్రులను కలుసుకొంటారు వివాద కాంక్షిపోల్లో పాల్గొంటారు రోహిణి నక్షత్ర జాతకులు మాత్రం ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిధునం :

లాభంరావలసిన వ్యవహారాల్లోనే నష్టంవచ్చే పరిస్థితి కీర్చడుతుంది వృత్తిలో యెదురినీ విశేషంగా నిమ్మడత్తగదు. ఉద్యోగంలోకార్యభారం పెరుగుతుంది అధిక వ్యయం జరుగడం వలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. పునర్వసూ నక్షత్ర జాతకులు మీ ఇష్టవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం మంచి అవసరం.

కర్కాటకం :

మీరు చేయవలసిన ముఖ్యమైన పనులు యీరోజు పూర్తిచేయడం మంచిది రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి ఆరోగ్యం బాగా ఉంటుంది. ఆశ్లేషనక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడంఅవసరం సరం

సింహం :

వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలుసులువుగా నెరవేరతాయి. బంధువులకు సహాయం చేస్తారు మఘానక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

కన్య :

వృత్తివ్యాపారాల్లో మీకార్యక్రమాలుమరుసుగా సాగడం వలన ఆదాయం బాగాఉంటుంది సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. సంతోష కరమైన వార్తలను వింటారు ఆరోగ్యం బాగా ఉంటుంది హస్త నక్షత్ర జాతకులకు మాత్రం ఉదయం బాగా ఉండదు.

తులా:

కొన్నివ్యవహారాల్లో మీరు యెంత మంచిగా ప్రవర్తించినా అది యితరులకు చెడుగానే కన్పిస్తుంది ఉద్యోగంలో అపోహలకుగురికాగల ప్రమాదంఉంది ప్రయాణాల్లో ప్రయాసకు గురి కాగలరు విశాఖానక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృశ్చికం:

వ్యవహారంలోనూ ఆరంభంలో కనుపించిన అనుకూలత ఆఖరు వరకు నిలవదు. సాటివారిలో గౌరవం లభిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. అనుకూల వార్తలను వింటారు. అనూరాధా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే ఉదయం బాగాఉంటుంది.

ధనుస్సు :

వ్యాపారంలో కొత్తవారి పోటీని యెదుర్కోవలసి వస్తుంది ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగిపోవడం తగదు కుటుంబ కార్యక్రమాలకు అనుకోనిమార్పులు వస్తాయి పూర్వాషాఢా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం

మకరం:

వృత్తివ్యాపారాల్లో మీకు ముందుముందు లాభించగల వ్యవహారాల్లో అనుకూలతను సాధించ గలరు సహనముతో కూడినవ్యవహారాలు కొంతవరకు లాభిస్తాయి, విద్యావైజ్ఞానిక రంగాల్లో మీకాపునీ రాణించగలరు శ్రవణ నక్షత్రజాతకులకు మాత్రం ఉదయం బాగా ఉండదు.

కుంభం:

సామాన్యమైన పనులకు కూడా విశేషమైన ప్రయత్నం చేయవలసి వస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి పుణ్యకార్యాలు చేస్తారు. పూర్వాభాద్రానక్షత్ర జాతకులు ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మీనం :

మీరుయిప్పుడు జరిపే వ్యవహారాలవల్ల ముందు కూడా ఉపయోగం ఉంటుంది ముఖ్యమైన వ్యవహారాల్లో మిత్రులసహకారం లభిస్తుంది. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

—మహేష్]

హోమియోపతి

ప్రత్యేకించి ఏలి వైద్యము తెలుగు భాషలో పొందుపరిచి తక్కువధరలో నేరుగాబడును వివరము లకు ఇ బ్రదర్సు హోమియో డిస్పెన్సరీ ఉప్పిపాలెం, గుంటూరు జిల్లా. (ఏ. పి.)

సైకిల్ డైనమో బల్బులు

ఫిలిప్స్ పోలెండ్ ఎయిరు సైకిల్ డైనమో 6 V 45A 'ప్రిస్టిజ్' బల్బులు అత్యధికంగా మెటర్స్ భేరా లైట్ హౌస్, 128, చైనా నాయకన్ వీధి మద్రాసు—3 వారితో సంప్రదించండి

వ్యాపారము

రు 165/- విలువగల ఈ మేనేజర్ '67ఆర్థర్ క్రిస్టిన్సన్ వాచీని చిరిగా విక్రయించి నెలకు రు.700/-సంపాదించండి. మార్వాడీ వర్తకులకు, కాంట్రాక్టర్ ట్రాన్సిస్టరు రువుక నెంటనే వ్రాయండి. Ram & Co, Ajmeri Gate (A.P.) Delhi—6.

ఔషధములు

వారసింహ లేహ్యము

మేహము, విక్కాక, నిప్పుత్తువలను పారించి లత్తప్పద్దివి, బలము కలిగించును. 20 తు. డబ్బి రు. 4—50 రోజువుకు బ్యాంగ్—అజీర్ణమును, మలబద్ధమును పారించి చక్కగా కాలిపోవు మగును. 15 తు. రు. 1—75 పి.పి.వి. అండ్ కో, పెరిదేవి, నెల్లూరు జిల్లా

బ్రెయిన్సింగ్

వెలకు రు.120నుండి రు.220 తీపులుగల టెబిలెట్సు ఆనరేటర్లుగను, టెబ్రిగ్రేస్సులుగను,సిగ్నిలర్లుగను,అపోస్టెంట్ స్టేషన్ మాస్టర్లుగను, P.U.C; H.S.C; S.S.L.C & Matric Passed or Failed Boys & Girlsకు ఉచిత యువ్వడుదు. రు. 1 పిం.టి. పంపిన ప్రాస్పెక్టస్ కేటలాగ్ పరం అడ్డ్రసునకు పంపబడును. Principal, B.T. & T.T College, 6/14 line, Brodipet Guntur-2. (Regd ByGovt)

బైరెడ్డిపల్లె గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

చిత్తూరుజిల్లా,బైరెడ్డిపల్లె గ్రామ పంచాయతీకి యీ దిగువ తెలియపరచిన సామానులు సప్లయి చేయుటకుగాను ది 3-1-'67 తేదీ సాయంత్రం 3-00 గంటలవరకు టెండర్లు కోరబడుచున్నవి టెండర్లు అదే తేదీ సాయంత్రము 3-30 గంటలకు టెండరుదార్ల సమక్షములో తెరువబడును. అవసరమయిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును. డిపాజిట్టు రు. 25/-బ్రమంగా చెల్లించవలెను.

డస్ట్ బిన్స్ 10.
రబ్బిష్ కార్టు (కొయ్యది) 1.
(మనుషులచే లాగబడునది).

(సం) డి. సత్యనారాయణ,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఆగ్నేయ రైల్వే

టెండర్లు

నోటీసు నెం. SER/MYD/42/66
తేది 19—12—66

వాల్తేరు సందలి కొత్త మార్షలింగ్ యార్డులో వున్న ఎస్. ఎ. డి. పంతెన సమీపములోగల డిపోకు యిమోదింపబడిన రకం 2" నుండి 4" వరకుగల గ్రేవ్ట్/బ్లాక్ ట్రాప్ కంకర సప్లయిచేసి డెలివరీయిచ్చుటకు 21-1-67 తేది మ॥3 గంటలవరకునిర్ణీత పారములో సీలువేసిన టెండర్లు కోరబడుతున్నవి ఈపనికిదిగువత్తు సొమ్ము రు. 20,000

పూర్తి వివరములగల టెండరు డాక్యుమెంటును పెట్టు ఒకటికి రు. 5/-వంతున చీఫ్ ఇంజినీర్, చీఫ్ క్యాషియర్ కలకత్తా—43 వారికి లేక డివిజనల్ పే-మాస్టర్, ఎస్. ఇ.రైల్వే,వాల్తేరు వారికి లేక యీ రైల్వేకు చెందిన ఏ స్టేషను మాస్టరుకు గాని చెల్లించి, పొందిన రసీదును దాఖలువరిచి, టెండర్లు తెరచు దినమునకు తప్పు, విగత పనిదినములలో యేవాడైనా యీ ఆఫీసునుండి వానిని పొందవచ్చును.

వాల్తేరు 19-12-66 } ఇంజనీర్-ఇన్-చీఫ్, ఆగ్నేయరైల్వే,

నిస్సన్నపేట పంచాయతి సమితి

టెండరు నోటీసు

కృష్ణా జిలా , నిస్సన్నపేట పంచాయతీ సమితి ఆఫీసు నూతన భవనమునకు విద్యుత్ శక్తి దీపములు (1 250లు మెర్క్యురీ లాంపు-1, (2) 4' ట్యూబులైట్లు-23, (3) 2' ట్యూబులైట్లు - 8, (4) ఫ్యాన్లు (బ్రాకెట్లు-11, (5) సీలింగ్ ఫ్యాను-18 వగైరా స్టాండర్డు కనీసపు తయారుచేసి వస్తువులు సప్లయి చేయుటకు 30—12—66 తేది సాయంత్రం 4 గంటలకు సీల్డ్ కొటేషన్లు కోరడమైనది కొటేషన్లతోపాటు శాంపిలున్నూ పంపగలరు పెట్టెక్ కాబడిన శాంపిలు టెండరుదారు శాంపిల్ పంపగలరు లేయడం జరగకులో కొనబడును పెట్టెక్ కాబడని శాంపిలు టెండరుదారు స్వంతఖర్చుపై తీసుకునిపోవలె. రు. 100/-లు ఎర్నెస్టు డిపాజిట్ సమితి ఆఫీసులో గాని, సబ్ రిజిస్ట్రారులో గాని చెల్లించిన రశీదును కొటేషనుకు జతపర్చవలెను ఆరోజనే సాయంత్రము 4—30 గంటలకు సీల్డ్ కొటేషన్లు తెరువబడును ఈ విషయములో పూర్తి అధికారులు బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసరుగారికి గలదు.

(సం) జె ఎలిషారావు,
బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసరు.

క్రీడారంగం:

డేవిస్‌కప్: తుదిపోటీకి ఆటగాళ్ళ వివరం

మెల్బోర్న్, డిసెంబర్ 25. సోమవారం నుంచి యిక్కడ జరుగనున్న డేవిస్‌కప్ (టెన్నిస్) కిట్టకిడపటి (చాలెంజి రౌండ్) పోటీలో సింగిల్స్ డబుల్స్ పోటీలలో భారత్ తరఫున ఆర్. కృష్ణన్, జయదీప్ ముఖర్జి, ఆస్ట్రేలియా తరఫున సింగిల్స్ పోటీలలో ఆర్ ఎమర్సన్, ఎఫ్ ఎస్ స్టోలే, డబుల్స్ పోటీలో జె. డి. మ్యాకాంబే, ఏ. జె. రోష్ పాల్గొనగలరని తెలుస్తున్నది.

నిన్న కూయాంగ్‌లోని డేవిస్‌కప్ కోర్టులలోనే కృష్ణన్, ముఖర్జీలు ప్రాక్టీసుమ్యాచీలు ఆడారు కృష్ణన్‌శక్తి, యుక్తులు క్రీడా పరిశీలకులకు ఆచ్చెరువు కలిగించాయి అయితే పవర్ టెన్నిస్‌లో (దాటి ఆటలో) ఆస్ట్రేలియనులను ప్రస్తుతం మించడం కష్టం కాబట్టి నువ్విలత్సైలిలో జయించడం ఎంత వరకు సాధ్యం అన్న విషయమై భారతీయులు ఆలోచిస్తున్నారు పథకం వేస్తున్నారు

నిన్న కృష్ణన్, ముఖర్జీలతో అమెరికన్ ఏ ఆర్, ఆస్ట్రేలియన్ ఎన్ ఏ ఫ్రేజర్ డబుల్స్ మ్యాచ్‌ఆడారు భారతీయులు 2—6,8—10 గేములతో వోడించబడినారు

భారతజట్టులోని మిగిలిన సభ్యులు (ప్రేమ్ జిత్‌లాల్, ఎన్ పి. మిశ్రాలు వేరేకోర్టులో ఆడారు వీరు మరీ అవసరం పిర్యదితే తప్ప అసలు పోటీలలో పాల్గొనకపోవచ్చు.

వింబుల్డన్ మాజీ చాంపియన్ ఆర్ ఎమర్సన్ (ఆస్ట్రేలియా) ఇప్పుడు అద్భుతమైన శక్తి పటిమలతో ఉన్నాడు ఆలనాట అనేది ఆయనలో కన్పించడంలో ఒకరితర్వాత ఒకరితో నిర్విరామంగా ప్రాక్టీసు ఆట ఆడుతున్నారు.

ఈ కట్టకడపటి పోటీలో గెలుపొందిన దేశం డేవిస్‌కప్ సాధించినట్లు ఆస్ట్రేలియా ఇంతవరకు 20 సార్లు డేవిస్‌కప్ గెలుచుకొంది మరేదేశమూ ఇన్నిసార్లు సాధించలేదు

ఆస్ట్రేలియాతర్వాత చెప్పదగ్గదేశం అమెరికా అటువంటి అమెరికాను, స్పెయిన్‌ను వోడించిన బ్రాజిల్‌ను భారత్ చిత్తుచేసి మొట్టమొదటిసారి చాలెంజిరౌండ్‌లో అడుగు పెట్టింది.

ఆంధ్ర విశ్వవిద్యాలయం అథ్లెటిక్ జట్టు

బందరు, డిసెంబర్ 25 పాటియాలాలో జరుగనున్న అంతర్విశ్వ విద్యాలయ అథ్లెటిక్ పోటీలలో ఆంధ్ర విశ్వ విద్యాలయం జట్టుకు క్రిందివారు ఎన్నికైనారు

కె శేషారావు (కెప్టెన్), కె విజయసారథి (వైస్‌కెప్టెన్), బి రామమోహనరావు, ఎన్ వి సూర్యనారాయణ, జి మధుసూదనరావు, ఎమ్ జె జె రెడ్డి, జె. సుబ్బారావు, ఎమ్ వెంకటేశ్వరరావు, బి చంద్రశేఖర రెడ్డి, అబ్దుల్ రహ్మాన్, కె మనోహర్, సామ్యూల్ ప్రసాద్, ఆర్ ఏ. అప్పారావు, ఎస్ మస్తాన్, పి. ఎస్. విజయకుమార్.

ఆగ్నేయ రైల్వేకు ఫుట్‌బాల్ క్లబ్

మద్రాసు, డిసెంబర్ 25 . నిన్నసాయంకాలం నెహ్రూ స్టేడియమ్‌లో జరిగిన అంతర రైల్వే ఫుట్‌బాల్ టోర్నమెంట్ కట్టకడపటి పోటీలో ఆగ్నేయరైల్వే, ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీని 2—1 గోలులతో వోడించి చాంపియన్‌షిప్ నిలుపుకొన్నది ఆగ్నేయరైల్వే ఆట గాళ్ళు కలసి కట్టుగా అమితవేగంతో మంచి రీతో ఆడారు

రాజధాని క్రికెట్

హైదరాబాద్, డిసెంబర్ 24 : లాల్ బహదూర్‌స్టేడియమ్‌లో జరుగుతున్నఆస్ట్రేలియా, భారత పాటశాల రెండవటెస్ట్ క్రికెట్‌పోటీలో మొదటిరోజు ఆట ముగిసే నరికి స్కోరు యిలావుంది

ఆస్ట్రేలియా. మొదటి ఇన్నింగ్స్—312

ఓవర్ 138 పరుగులుచేసి అవుట్ అయినాడు సర్కార్ 18 పరుగులకు మూడు వికెట్లు నష్టపరిచారు.

కర్నూలుజిల్లా ఆటల పోటీలు

కర్నూలు, డిసెంబర్ 22 : గతవారం జరిగిన బదవ కర్నూలుజిల్లా ఆటల పోటీలలో సీనియర్‌ల పోటీలలో ముఖ్య ఫలితాలివి (గెలుపొందినవారి వివరం)

వాలీబాల్, బాడ్మింటన్, ఫుట్‌బాల్, హాకీ—కర్నూలు డివిజన్
కబడ్డీ—నంద్యాల డివిజన్
రైఫిల్ షూటింగ్—ఏ అబ్దుల్ మునిఖాన్
కుస్తీ—రామదాసు.
అథ్లెటిక్ పోటీలు కూడా జరిగాయి.

రాజస్థాన్ కాంగ్రెస్‌లో సయోధ్యకు కృషి

ముఖ్యమంత్రి చర్చలు

జైపూర్, డిశంబరు 24. రాజస్థాన్ కాంగ్రెసులోని ఉభయవర్గాల మధ్య సయోధ్యకు కృషి జరుగుతున్నట్లు తెలుస్తున్నది

ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా గౌరీ ఎల్లండో ఢిల్లీకి వెళ్ళుతున్నారు

ప్రత్యర్థివర్గం నాయకులు తమ మంత్రి సడవులకు రాజీనామా యిచ్చిన ఫలితంగా ఏర్పడిన పరిస్థితిని గురించి ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా నిన్న తమ సహచర మంత్రులతోను, పి సి సి అధ్యక్షులితోను చర్చించారు ప్రస్తుత పరిస్థితిని త్రిప్పివేయడానికు, కాంగ్రెసు వాదులంతా కలిసి సమిష్టి గా కృషి చేసేందుకు తాను మంత్రులు శ్రీ మథురాదాస్ మథుర్, శ్రీ జగన్నాథ్‌మిశ్రాలు ప్రత్యర్థివర్గ నాయకులు శ్రీ కుంభారామ్‌ఆర్య, శ్రీ మహారాజ పాలిష్‌చంద్రగారితో సంప్రతింపులు జరుపనున్నారని అనుకొన్నారు

ఇక ప్రత్యర్థివర్గము వారు తమ భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించుకోవడానికి నేడు సమావేశమవుతున్నారు

ప్రత్యర్థివర్గానికి చెందిన మంత్రులు రాజీనామా చేయడము దురదృష్టమైన విషయమని ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా అన్నారు

రాజస్థాన్‌లో ప్రత్యర్థి వర్గం నిష్క్రమణ

జైపూర్, డిసెంబర్ 25 రాజస్థాన్ కాంగ్రెసులోని ప్రత్యర్థి వర్గానికి చెందిన సూర్యాంశ, మంత్రులతో సహా, కాంగ్రెసునుండి నిష్క్రమించడానికి నిర్ణయించుకొన్నారు

ప్రత్యర్థివర్గం వారి సమావేశం నిన్న యిక్కడ జరిగింది కుంభరామ్ ఆర్య సమావేశంలో ప్రసంగిస్తూ, దేశానికి సంఘానికి తాము సక్రమంగా సేవ చేయాలంటే కాంగ్రెసునుండి నిష్క్రమించ తప్పదని చెప్పారు. శ్రీ ఆర్య, మరో ముగ్గురు మంత్రులు తమ పదవులకు రాజీనామా యిచ్చారు.

ఇది ఇలా వుండగా ఉభయ వర్గాలమధ్య సయోధ్య సాధించ డానికి గాను రాష్ట్రపతి సాయమంత్రి శ్రీ వాధూరామ్ మిర్దా, ప్రణాళికామంత్రి శ్రీమధుర దాస్ మథుర్‌లు నిన్న శ్రీ ఆర్యతో సమాలోచనలు జరిపారు ఈసర్చల అనంతరం ప్రత్రికల వారితో మాట్లాడుతూ శ్రీ ఆర్య రాజీకి ఏటువంటి అవకాశాలు యిక లేవు'' అని స్పష్టం చేశారు

ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెసు వర్గాల మధ్య అంగీకారం

న్యూఢిల్లీ, డిసెంబర్ 25: నన్నే ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థుల విషయమేకం విషయంలో, ఒడు లోక్‌సభ స్థానాలు 100 శాసన సభ స్థానాలు మీరూ, మిగిలా స్థానాలకు అభ్యర్థుల నిర్ణయం విషయంలో ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసులోని ఉభయ వర్గాలవారు అంగీకారానికి వచ్చారు

ఇప్పుడిక అంగీకారం కుదర కుండా ఉండి పోయిన స్థానాలు కొంతం కష్టమైనవిగా పరిగణించటం జరుగుతుంది ఈ స్థానాలలో గత ఎన్నికలలో కాంగ్రెస్ ఓడిపోయింది శ్రీ దినేష్‌సింగ్ శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌లు మధ్య వర్తిత్వం నెరపినా కూడా ఉభయ వర్గాలు యీస్థానాల విషయంలో అంగీకారానికి రాజాక్ట పోయారు

ఇప్పుడు సిపార్సు చేసిన అభ్యర్థులపట్ల చాలామంది ప్రస్తుత సభ్యులే అయిన్నట్లు వీరినుంచే తమతమ బలాలను పెంచుకొనాలని ఉభయవర్గాలు ఆశిస్తున్నారు ప్రస్తుత శాసన సభలో శ్రీ సి బి గుప్తా వర్గానికి 30 మంది మెజారిటీ వున్నది.

కాంగ్రెస్ అభ్యర్థిత్వ సమయంలో

కృష్ణమీనన్ వాగ్దానం: ఎస్. జి. బార్వే హెచ్చరిక

బొంబాయి, డిసెంబర్ 25. ఈశాన్య బొంబాయి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభకు పోటీ చేస్తున్న శ్రీ ఎస్ జి బార్వే శ్రీ కృష్ణమీనన్ వ్యవహారంలో తనకు వ్యక్తి గతంగా యెటువంటి ప్రమేయమూ లేదని చెప్పారు

నిన్న విలేకరులతో మాట్లాడుతూ శ్రీ బార్వే యిట్లా అన్నారు అసలు ఈ స్థానానికి నేను దరఖాస్తు పెట్టలేదు వాయవ్య బొంబాయి స్థానానికి దరఖాస్తు పెట్టాను ఈ వ్యవహారం పూర్తిగా కాంగ్రెసు సంస్థకు శ్రీ కృష్ణమీనన్‌కు సంబంధించింది అభ్యర్థిత్వానికి దరఖాస్తు పెట్టి నప్పుడు శ్రీ కృష్ణమీనన్ తనకు టికెట్ ఇచ్చిన పక్షంలో,తాను అస్థానంలో పోటీ చెయ్యనని, కాంగ్రెసు అభ్యర్థికి వ్యతిరేకంగా ఎన్నికయనని హామీ యిచ్చినారు అందువల్ల శ్రీ మీనన్ ఇండిపెండెంటుగా యిక్కడ పోటీ చేయడం బాధకరమైన విషయం''

ఎన్నికలలో విజయావకాశాలనుగురించి ప్రశ్నించగా, తాను గెలుస్తానని శ్రీ బార్వే అన్నారు

''శ్రీ మీనన్ పేరు ప్రఖ్యాతులు,పెద్దవి పున్న వ్యక్తి అటువంటి మనిషి వాగ్దానాన్ని భంగంచేస్తే, దేశ ప్రజాజీవితం పైనవి ఒక

ఉత్తరప్రదేశ్‌లో ఏనుగుల బెడద

లక్నో, డిసెంబర్ 24 ఉత్తరప్రదేశ్‌లో కొన్ని ప్రాంతాలలో ఏనుగులు ఆదివేయడంతో ప్రజలు అధికమైన బాధకు గురయ్యారు ముఖ్యంగా తరయ్ ప్రాంతంలో ఈబాధ ఎక్కువగా వుంది

రాష్ట్రంలో ఆహార పరిస్థితి ఆశాజనకంగా వుంది ఇప్పుడు ఈ బాధ కన్పడం అధికారులు ఈ ఏనుగు నుపట్టడానికి వాహనాలను పెడుతున్నారు. అస్సాంనుంచి మద్రాసునుంచి ఏనుగులను పట్టే నిపుణులను పిలిపించారు గాని, వారికి యు. పి ప్రభుత్వానికి డబ్బు దగ్గర కుదరలేదని తెలుస్తున్నది

ఏనుగులను పట్టుకోడానికి తుపాకులు కావాలి గనుక, వాటిని కొనేందుకు ఢిల్లీ ప్రభుత్వాన్ని ఇప్పించవలసిందని రాష్ట్ర ప్రభుత్వం కోరింది అని కేంద్రం ఇప్పుడు వున్న పరిస్థితిలో ఇంకా ఏనుగుల బెడద తప్పక తప్పదు

లఘు పరిశ్రమలకు స్టేట్ బ్యాంకు సహాయం

వెంకట్రామన్ హర్షం

మద్రాసు, డిశంబరు 25 మద్రాసు రాష్ట్రంలో లఘుపరిశ్రమల అభివృద్ధికి స్టేట్‌బ్యాంకు చేస్తున్న సేవను పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్ వెంకట్రామన్ అభినందించారు

నిన్న సాయంత్రం స్టేట్‌బ్యాంకు గిండీ బ్రాంచి నూతన భవనమునకు ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యంగా గిండీ బ్రాంచి పారిశ్రామిక వాడలోని లఘుపరిశ్రమలకు అవసరమైన సహాయం సమకూరుస్తున్నదని ఆయన అన్నారు

ప్రారంభంలో స్టేట్‌బ్యాంకు స్థానిక డైరెక్టర్ల బోర్డు అధ్యక్షుడు శ్రీ పి (బ్రహ్మయ్య స్వాగతము చెప్పి లఘుపరిశ్రమలకు బ్యాంకు సాధ్యమైనంత సహాయం చేయగలదని హామీ ఇచ్చారు

పారిశ్రామికవాడ ఉత్పత్తిదార్ల సంఘం సంస్థాపక అధ్యక్షుడు శ్రీ కె నాగేశ్వరన్ లఘుపరిశ్రమలకు చేస్తున్న సహాయానికి స్టేట్ బ్యాంకుకు కృతజ్ఞత తెలిపారు స్టేట్‌బ్యాంకు కార్యదర్శి శ్రీ ఎస్. డి మెహరా సందర్భ ఎమర్పణ చేశారు

ఢిల్లీకి ముఖ్యమంత్రి ప్రయాణం

హైదరాబాదు, డిశంబరు 24 ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి అమ్మారెడ్డి ఇవాళ ఉదయం విమానంలో ఢిల్లీ వెళ్ళారు వారు 26 వ తేదీన తిరిగివస్తారు

కేంద్ర రవాణా, పౌరవిమానయానమంత్రి శ్రీ సీలం సంజీవరెడ్డి కూడా అదే విమానంలో ఢిల్లీ వెళ్ళారు

రైలు పెట్టెలో స్త్రీహత్య: అంతర్ జిల్లా నేరస్థుని అరెస్టు

రైల్వేపోలీస్ సి. ఐ. డి. ల కృషి: ముద్దాయిని సెషన్స్‌కు పంపుతూ మేజిస్ట్రేట్ ఉత్తర్వు

విజయవాడ, డిసెంబర్ 24 పూర్వం— మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్‌లో లోగడ జరిగిన స్త్రీహత్య సందర్భంలో విజయవాడ రైల్వే డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ పి. వి ఎం. కృష్ణారావు, హైదరాబాద్ సి. బి. సి. ఐ. డి. సబ్‌ఇన్‌స్పెక్టర్ టి.వి. రాఘవరావులు దర్యాప్తు కొనసాగించి నేరస్థుని అరెస్టు చేశారు.

అనకాపల్లి మున్సిఫ్ మేజిస్ట్రేట్ నేరస్థుని విచారించి సెషన్సుకు పంపుతూ డిసెంబర్ 21 వ తేదీన ఉత్తర్వు చేశారు

ఈ హత్య గత ఆగస్టు ఏడవ తేదీ రాత్రి ద్వారపూడి సమీపాన మూడవ తరగతిపెట్టెలోని పాయఖానా దొడ్డిలో జరిగింది. చనిపోయిన స్త్రీపేరు నారాయణమ్మ. ఆమె వయస్సు 35 సంవత్సరాలు. ఆమెను గొంతు పిసికి చంపారు ఆమె ముక్కుకు, చెవులకు గల ఆభరణాలను బలవంతంగా తీసుకున్నారు అయితే వివరాలు చెప్పడానికి ఎవరూ లేరు

వాల్తేరుకు చెందిన శ్రీ సి. దేవదానం (ఐ ఆర్. పి), శ్రీ జి. ఎస్. ఎస్. రాజు సహాయంతో విజయవాడ, ప్రభుత్వ రైల్వే పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ సి వి. ఎం. కృష్ణారావు దర్యాప్తు కొనసాగించారు గొంతునులిమి చంపడానికి ముద్దాయి ఉపయోగించిన చేతిరుమాలు ఆధారంగా వారు తమ దర్యాప్తు కొనసాగించారు. చేతిరుమాలుమీద ఉన్న గుర్తు నరసరావుపేట అనకాపల్లిలోగల చాకలిని గుర్తించారు అనుమానితుని ఉంచుడు కత్తె గృహాన్ని సకాలంలో సోదా చేయడం వల్ల ఏలూరు వాహినిన్యూడియోలో తీయించుకున్న అతని ఫోటో లభించింది ఏలూరులో ఎట్టి కాలవిలంబన లేకుండా చేసిన దర్యాప్తు వల్ల నేరస్థునిపేరు నరసింగరావు అని, కాపు కులస్థుడని, గోపాలపట్నానికి చెందినవాడని, అతడు తిరుగుతూ ఉంటాడని, దోపిడీలు చేస్తాడని తెలియవచ్చింది.

ఈ సందర్భంలో హైదరాబాద్ సి బి సి. ఐ డి ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. వి. రాఘవరావు, హైదరాబాద్ సి బి సి ఐ డి డి ఎస్ పి శ్రీ డి ఎ. ఎస్. ఎస్ గజపతిరాజు నేతృత్వంతో కృషిచేశారు. ఆయన ఒకచోట నుంచి మరొకచోటకు తిరిగి వివరాలను సేకరించి, చివరకు నేరస్థుని అనకాపల్లిలో సెప్టెంబర్ ఎనిమిదవ తేదీన అరెస్టుచేశారు.

ఇతడు మాజీ నేరస్థుడు అంతర్‌జిల్లా నేరస్థుడు ప్రస్తుతం విశాఖపట్నంజిల్లా గోపాలపురానికి చెందినవాడు పీరుళ్ళ వర సింగరావు అనే గుమ్మిడి అప్పారావు ఇతని పేరు

విశాఖ, గోదావరిజిల్లాలలో మారుపేర్లతో సంచరిస్తూ, నేరాలు చేస్తూ ఉంటాడు. దొంగతనాలు చేసినందుకు ఇంతవరకు 21 పర్యాయాలు శిక్ష విధించడం జరిగింది.

కాంగ్రెసువారి "లూప్‌లైన్"

రేషన్ కోతపై

తెన్నేటి విశ్వనాథం వాంగ్మూ.

హైదరాబాదు, డిశంబరు 23 "కాంగ్రెస్ ప్రభుత్వము వూర్తిగా 'లూప్ లైన్' దాకి వెళ్లింది ఇక దాని నుండి బయటపడే మార్గం లేదు''

రేషన్ కోత గూర్చి అడుగగా ప్రతి క్షణ నాయకుడు, మాజీ ఆర్థికమంత్రి చేసిన వ్యాఖ్య ఇది

''రేషన్‌లో మళ్ళా కోత పెట్టడం మంచిగాదు ఉత్పత్తిని పెంపొందించుటకు కావలసిన పరిస్థితి, వాతావరణ ఎరువులను ఇవ్వడం ప్రజలకు తిండి చూపించుట పైపెచ్చు వారిని పిల్లలను పుట్టించుమని చెబుతూ వుంటారు. దీనిని బట్టి కాంగ్రెస్ పూర్తిగా 'లూప్‌లైన్' దాకి వెళ్లిపోయినట్టు వెల్లడి అవుతోంది'' అని ఆయన అన్నారు.

గత్యంతరం లేక ఎరువు 15 పైసలకు తగ్గకపోవడం వల్ల రాకపోవడం వల్ల కార్యక్రమానికి రు 239 కోట్లు కేటాయించారు ఈ కార్యక్రమమునకు అంత మొత్తమును కేటాయించడం కన్న దానిని నాగార్జున సాగర్ లాంటి భారీ ప్రాజెక్టుకు, ఉక్కు కర్మాగారం లాంటి పెద్ద పరిశ్రమకు ఉపయుక్తంగా వినియోగించవచ్చును'' అని శ్రీ విశ్వనాథం అన్నారు.

అంతమాత్రం చేత తాము ప్రజలలో కుటుంబ నియంత్రణ గూర్చిన ప్రచార అవసరాన్ని కాదనడం లేదని ఇందునిమిత్తం ప్రతి రాష్ట్రానికి కోటి రూపాయలు ఇవ్వడం

ఎన్నికల ప్రచారంలో కొత్తపద్ధతి

జమ్ము, డిశంబర్ 24 జమ్ము కాశ్మీర్‌లో జనసంఘం కొత్త పద్ధతి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించింది ఈ పద్ధతి కొత్త గానేగాక, వాణిజ్యపరంగా కూడా వుంది

ఈ పార్టీ రశీదు పుస్తకాను కొట్టించింది ఆ రసీదులు కరెన్సీ నోట్లు లాగా వుంటాయి వాటిపైన కాశ్మీర్ జనసంఘం అధ్యక్షుడు పండిట్ ప్రేమ్‌నాథ్ డోగ్రా బొమ్మ ముద్రించబడివుంది

ఈ రకం రసీదు పుస్తకాలతో జనసంఘం కార్యకర్తలు జనం దగ్గరకు వెడుతున్నారు. జనసంఘానికి వోటు చెయడం ఇష్టంఅయిన వక్తంలో, లేక వోటుచేసేవక్తంలో పార్టీకి చందా ఇవ్వనెంచినవి వీరు అడుగుతారు. ఈ చందా కనీసం రూపాయి అయివుండాలి. అంతకు తగ్గకూడదు.

జనానికి ఈ ప్రచార పద్ధతి బాగా నచ్చింది, ఇది అద్భుతంగావున్నదని జనం అంటున్నారని జనసంఘం ప్రతినిధి ఒకరు అన్నారు ఒక్క గ్రామంలోనే ఇట్లా రు 42 వెలు వసూలయిందని చెప్పారు ఆ గ్రామం జనాభా 6 వేలు.

వచ్చే ఎన్నికలలో ఈ రాష్ట్రంలో ఆ పార్టీ కనీసం 2 లక్షల రూపాయలదాకా వుండవచ్చు అని అంచనావేస్తున్నారు

ఈ 23 న విజయవాడ కనకదుర్గ ఆలయానికి నిర్మించిన ఘాట్‌రోడ్డు ప్రారంభోత్సవ సభలో శాసనమండలి అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రసంగిస్తున్న దృశ్యం.

జనవరి 3 న హైదరాబాద్‌కు ప్రధాని రాక

హైదరాబాదు, డిశంబరు 24 రాష్ట్రంలో రెండు రోజులపాటు పర్యటించడానికిగాను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి జనవరి మూడవ తేదీ ఉదయం హైదరాబాద్‌కు వస్తారు నగరంలో ఉన్నప్పుడు ఆమె అఖిలభారత కాంగ్రెస్‌కు ప్రారంభోత్సవం చేస్తారు పబ్లిక్ ఇతర కార్యక్రమాల్లో కూడా ఆమె పాల్గొంటారు

సాయంత్రం గోషామహల్ గ్రౌండియంలో ఒక బహిరంగసభలో ప్రసంగిస్తారు జనవరి రాలుగవ తేదీ ఉదయం ఆమె కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల పర్యటనకు బయలు దేరుతారు

జనవరి 5 వ తేదీ ఉదయం హైదరాబాద్ తిరిగివచ్చి అదే రోజు ఢిల్లీకి ప్రయాణమవుతారు

శ్రీ కోకా సుబ్బారావు 31 న హైదరాబాద్ రాక

హైదరాబాద, డిసెంబర్ 23— మాజీ స్పీకర్ కోకా సుబ్బారావు రాజమండ్రి నుండి వూరి—హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి ఈనెల 31 వ తేదీ ఉదయానికి హైదరాబాద్ చేరుకుంటారు

హైదరాబాద్‌లో ఆయన జనవరి ఒకటవ తేదీన సాయంత్రం నాలుగుగంటలకు విమానంలో బయలుదేరి ఢిల్లీ వెడతారు

శ్రీ సుబ్బారావు హైదరాబాద్‌లో ఉండగా బేగంపేట్ గెస్ట్‌హౌస్‌లో మకాం చేస్తారు

తకదితత్తాలో పొగమంచు

4 రోజులుగా విమానాల రాకపోకలకు అవరోధం

కలకత్తా, డిశంబర్ 24 • ఇక్కడ పొగమంచు కమ్ముకొని ఉన్నందువల్ల దేశంలో విమానాలు శరుంగుండా విమానాల రాకపోకలకు అవరోధం ఏర్పడ్డది ఈ పొగమంచు యిట్లా వరసగా నాలుగు రోజులుగా వ్యాపించి వుంది.

(6 వ కాలం తరువాయి)

స్నానవుటకు చిట్కాలు అమ్మే బజారు వలే వుంటున్నది. స్వాతంత్ర్య పోరాటంలో కష్ట త్యాగము, దీక్ష, కృతనిశ్చయం అవసరమైన జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రమేయంలేకుండా వుంటున్నది "

బీహారు, ఉత్తరప్రదేశ్‌లలో క్షామం గూర్చి ప్రస్తావించి ఒకనైపు తిండిలేక మాడుతున్న పిల్లలు మరొకనైపు వివిధ రకాల భక్ష్యాలతో నిండిన విందు భోజనాలతో జాతీయ దృశ్యము వింతగా వుంటున్నదని సర్వోదయ నాయకుడు అన్నారు. ఢిల్లీలో జరిగే విందులకు వెళ్లినవారు దేశంలో క్షామం వుందని ఎల్లా అనుకుంటాడని ఆయన ప్రశ్నించారు.

దేశంలో ప్రస్తుతము ఏర్పడిన పరిస్థితిని ఆయన "శిలప్రతిచ్ఛాయ"గా పేర్కొన్నారు మతము క్షీణిస్తోందని అంటూ మతము, పవిత్రత అనేవి కొందరికి బ్లాక్ మార్కెటింగ్, ఎగవేత, లాభాలు చేయడానికి సాధనములుగా వుంటున్నవని ఆయన చెప్పారు

ప్రస్తుతము జరుగుతున్న హిందూ మత పునరుద్ధరణవలన సంఘం ఇంకా వెనుకబడి చివరికి ఇప్పుడు వుంటున్న జాతీయ సమైక్యతయే నాశనం గావచ్చని శ్రీ జయప్రకాశ్ నారాయణ అన్నారు.

ఇంద్రకీలాద్రిపై ఘాట్ రోడ్డుకు ప్రారంభోత్సవం

త్వరలో కృష్ణా తీరాన రు. 2 లక్షలతో స్నానఘట్టం నిర్మాణం: కె.ఎల్.రావ్ వెల్లడి

విజయవాడ, డిసెంబరు 23. వాలుగు లక్షల రూపాయల ఖర్చుతో అతిత్వరలో నిర్మాణమైన ఇంద్రకీలాద్రి కనకదుర్గ ఘాట్ రోడ్డుకు యీరోజు సాయంత్రం ఇక్కడకేంద్రజలవిద్యుచ్ఛక్తి శాఖామంత్రి డా కె ఎల్ రావు ప్రారంభోత్సవం చేశారు అనంతరం అందరు పాదయాత్రతో ఆలయానికి వెళ్లారు.

అక్కడ వైకుంఠసింహద్వారానికి ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి శ్రీ పి వి నరసింహారావు శంకుస్థాపన చేశారు ఇందుకు అయే సుమారు అయిదారు వేలరూపాయల ఖర్చు దేవాదాయ ధర్మకర్త శ్రీ అనుమోలు శేషగిరిరావు భరిస్తున్నారు.

దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ నారాయణస్వామి చెట్టి ఘాట్‌రోడ్డుకు విద్యుద్దీపములు వెలిగించారు.

ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ శాసన మండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు.

ప్రజాపార్టీ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం పార్టీ రహిత ప్రజాస్వామ్య ఉద్యమ నిర్వాహకులు శ్రీ గోపరాజు రామచంద్రరావులతో సహా అనేకమంది ప్రముఖులు యీ ప్రారంభోత్సవ సభకు విచ్చేశారు

శ్రీయుతులు డా. టి వి ఎస్ చలపతి రావు, జి ఎస్ రాజు ప్రసంగించారు

ఆలయ ధర్మకర్త శ్రీ మాజేటి రామమోహన రావు స్వాగతం పలికి అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్య, మంత్రి శ్రీ నరసింహారావు కేంద్ర మంత్రి డా కె ఎల్ రావుగార్లకు స్వాగత పత్రం సమర్పించారు

దేవాదాయ ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ పి నరసింహారావు నివేదిక సమర్పిస్తూ యీ ఘాట్ రోడ్డు నిర్మాణానికి 4 లక్షల రూపాయలు ఖర్చు అయిందని అందులో తిరుపతి దేవస్థానం రు 2లక్షల రూపాయలు అప్పు యిచ్చారని తెలియ చేశారు 20 సంవత్సరాల క్రితం సంవత్సరానికి 30 వేలరూపాయలు ఆదాయం వచ్చే యీ దేవస్థానానికి యిప్పుడు 3 లక్షల రూపాయలు ఆదాయం వస్తున్నదన్నారు.

1955 సంవత్సరంలో ప్రప్రథమంగా ఒక భక్తుడు చేసిన సూచన యీ నాడు యింత వైభవంగా రూపొందిందని తన సంతోషం ప్రకటించారు

డా కె ఎల్ రావు ప్రసంగంలో ఇంకా రెండు లక్షల రూపాయల ఖర్చుతో కృష్ణా నదివద్ద స్నానాఘట్టం ఘాటురోడ్డు చేరేందుకు ఒక సొరంగంరోడ్డు కొండమీద దుస్తులు మార్చుకొనేందుకు వీలుగా గల భవనాలు ఘాటు రోడ్డుకు రెండు వైపులా చెట్లు నాటటం ఉద్యాన వనాలు ఏర్పాటు ,ఉపన్యాస వేదిక (హాలు) మొదలైన కార్యక్రమం నిర్వహించ బడాలి అని అందుకు కూడాతగిన ధనసహాయం దేవాదాయ శాఖవారు చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ ఘాట్‌రోడ్డు నిర్మాణం విషయంలో యిద్దరు ముస్లిం ఇంజనీర్లు శ్రీశైలం ముఖ్య ఇంజనీయరు శ్రీ రహిమాన్ విజయవాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు శ్రీ మొహిద్దీన్ ప్రదర్శించిన ప్రత్యేక శ్రద్ధను శ్లాఘించారు

శ్రీ పి వి నరసింహారావు ప్రసంగిస్తూ తిరుపతి దేవస్థానం వారు ప్రదర్శించిన ఉదార వైఖరిని ప్రశంసించారు

ఇక్కడ యికముందు నిర్వహింపబడే కార్యక్రమాన్ని దశల వారీగా నిర్ణయించుకొని నిర్వహిస్తే ఆర్థిక సహాయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని హామీ యిచ్చారు.

ఆలయ ధర్మకర్తల తరఫున శ్రీ లింగం బొట్ల రామకృష్ణశర్మ సమర్పించిన సన్మాన పత్రంలో అర్చకులకు పమీపంలో గృహవసతి లేనందువల్ల నిత్యము యిబ్బందిగా ఉందని ఘాట్‌రోడ్డుపైన వివేశస్థలాన్ని తక్కువ ధరకు యిప్పించవలసిందిగా అర్థించారు.

శ్రీ అనుమోలు శేషగిరిరావు కృతజ్ఞత ప్రకటించిన తరువాత శ్రీ మాజేటి రామమోహన రావు వందన సమర్పణ చేశారు.

విశాఖపట్నంలో సూపర్‌మార్కెట్

హైదరాబాద్, డిసెంబర్ 22: విశాఖపట్నంలో ఫిబ్రవరినెలాఖరుకు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న పద్ధతులలో సూపర్ మార్కెట్ ప్రారంభంగానున్నట్లు సహకార శాఖమంత్రి శ్రీ తోటరామస్వామి చెప్పారు.

భవనము కోసము అన్వేషణ జరుగుతోందని జనవరి 1లోగా నిర్ణయం జరుగగలదని ఆయన చెప్పారు

సికింద్రాబాద్‌లో ఇంకో సూపర్‌మార్కెట్ ప్రారంభించుటకు ప్రభుత్వము యిల్లిన్నున్నట్లు, త్వరలోనే అది ఫలించగలదనిపిస్తోంది అశిస్తున్నట్లు మంత్రి చెప్పారు

గోవధన్ను నివేదిస్తూ శాసనం: సూత్రప్రాయంగా ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి ఆమోదం

హైదరాబాద్, డిసెంబర్ 24 గోవులు, బర్రెలవధను నిషేధిస్తూ శాసనము చేయుటకు సూత్రప్రాయంగా ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం అంగీకరించింది.

మొన్న జరిగిన సమావేశములో మంత్రి వర్గము ముసాయిదా రూపంలోవున్నబిల్లును చర్చించి ఆమోదించింది ఈపారి శాసన సభచే బిల్లు పరిశీలించబడుతుంది గోవధన్ల నిర్వాహకులు కూడా బిల్లులో అవకాశంకల్పించారు.

కొఠారి కమిషన్ సిఫార్సులు

హైదరాబాద్, డిసెంబర్ 24 • విద్యకు సంబంధించి కొఠారికమిషన్ చేసిన సిఫార్సులను రెండు రోజులపాటు ఇక్కడ జరిగిన సమావేశం ఆమోదించింది.

విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు. విద్యామంత్రి శ్రీ ఎ బలరామిరెడ్డి కూడా సమావేశంలో పాల్గొన్నారు.

'సెక్రటరీ జనరల్ పదవి అనవసరం'

పిల్లైసంఘం సిఫార్సుకు ప్రభుత్వం తిరస్కృతి

న్యూఢిల్లీ, డిశంబరు 24: విదేశాంగ వ్యవహారాలశాఖలో సెక్రటరీ జనరల్ పదవిని పునరుద్ధరించాలన్న పిల్లై సంఘం సిఫార్సును కేంద్రప్రభుత్వం తిరస్కరించింది.

సెక్రటరీజనరల్ పదవి అవసరంలేదని నిర్ణయించినట్లు, భారత విదేశాంగ ఉద్యోగ వ్యవస్థ ఏర్పాటును గురించి పిల్లై సంఘం చేసిన సిఫార్సులపై తీసుకున్న నిర్ణయాలను కొన్నిటిని ప్రకటిస్తూ ప్రభుత్వం ఒక పత్రాన్ని జారీ చేసింది.

తమ అర్హతలు గల సమాచార ఉద్యోగులను, ప్రజా సంబంధాల ఉద్యోగులను విదేశాంగ ఉద్యోగ వ్యవస్థలోని తీసుకోవాలనే సిఫార్సును ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదించింది.

విదేశాల్లోని భారత దవుత్యకార్యాలయాల్లో సిబ్బందిని తీసుకునే పద్ధతిని ఎక్కువగా 'ఉద్యోగి ప్రధానమైనదిగా చేయాలన్న సిఫార్సు గూడా ఆమోదించింది.

(2 వ కాలం చూడుడు)

ప్రపంచ సామరస్య వృద్ధి: విశ్వవిద్యాలయాల పాత్ర

శాంతినికేతన్ స్నాతకోత్సవంలో ఇందిర ఉద్బోధ

శాంతినికేతన్, డిసెంబర్ 24 ప్రపంచ సంస్కృతియొక్క ఉన్నత లక్ష్యాలను, విలువలను సమన్వయం చడమే సర్వ విశ్వవిద్యాలయ ప్రధాన కర్తవ్యమని శ్రీమతి ఇందిరాగాంధి నేడిచ్చట విశ్వభారతి స్నాతకోత్సవ అధ్యక్షోపన్యాసంలో ఉద్ఘాటించారు

ఈ స్నాతకోత్సవం శాంతినికేతన్‌లోని ఆమ్రవనంలో జరిగింది. శ్రీమతి ఇందిరా గాంధి విశ్వవిద్యాలయం ఆచార్య (చాన్సెలర్) హోదాలో ప్రపంచ సామరస్యంకోసం ఐక్యరాజ్య సమితి నిర్వహిస్తున్న కృషి గురించి ప్రస్తావించి రాజకీయ సంస్థలకంటేకూడా విశ్వవిద్యాలయాలే దీనిని చక్కగా సాధించ కలుగుతాయని శ్రీమతి ఇందిరాగాంధీఅన్నారు. ఒత్తిడులకు, ఉద్రేకాలకు లోనుకాకుండా లక్ష్యాలకు స్థిరమైన నల్పేందుకు విశ్వ విద్యాలయాలకు ఎక్కువ అవకాశాలున్నాయన్నారు విశ్వ విద్యాలయం అనేది విద్యార్థుల, అధ్యాపకుల, మహా విద్వాంసుల, పరిశోధకుల కాన్ఫెడరేషన్‌గా ఆమె వర్ణించారు.

మారుతున్న ప్రపంచంలో ప్రయోజనాత్మకమైన జీవితం గడిపేందుకు అవసరమైన విజ్ఞానాన్ని విశ్వవిద్యాలయాలు ప్రదానం చేస్తున్నాయన్నారు.

విద్య ప్రమాణం విశిష్టత జీవిత విధాన ప్రమాణంలో గోపరించాలన్నారు

యువజనం తమ పెద్దలు బోధలను గుడ్డిగా అనుసరించాలని తాను చెప్పకపోయినప్పటికీ ప్రస్తుత పరిస్థితులదృష్ట్యా తమ ప్రవర్తనను కట్టడి చేసుకొనడం అవసరమన్నారు.

ప్రాచీన ఆశయధర్మాలను పాటిస్తున్న విశ్వభారతి లక్ష్యాన్ని ఆమె ఉగ్గడించారు శాంతినికేతన్, శ్రీనికేతన్‌లో జరుగుతున్న విద్యాప్రయోగాలు ఇతర ప్రాంతాలలో కూడా అమలులోకి రావాలన్నారు

భారత మాజీ ఆర్మీ జనరల్ శ్రీ ఎమ్ సి. సెతల్వాడ్ మాట్లాడుతూ, విద్యార్థులలో అవిదేయత ప్రజాస్వామ్య కర్తవ్యపన్న వునాదులనేది వేయుగలదు. కాబట్టి ఈ సమస్యపై దృష్టిని ప్రధానంగా కేంద్రీకరించాలన్నారు

విద్యార్థులసంఖ్య పెరిగిపోతున్నదని, వారితో వ్యవహరించే ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు తగు తర్ఫీదు లేదని, అన్నారు. వసతి మొదలైన సదుపాయాలు లేకపోవడంవల్ల విశ్వవిద్యాలయ నివాస వాతావరణంలోని విశిష్టత తెలుసుకొనే భాగ్యం చాలామంది విద్యార్థులకు లేకపోతున్నదన్నారు

యానాం తోళ్లపదును కేంద్రం స్వాధీనం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం

హైదరాబాద్, డిసెంబర్ 22· ఆంధ్రప్రదేశ్‌లో పూర్వపు ఫ్రెంచిప్రాంతమయిన యానాములోని రు3 31లక్షల విలువగల తోళ్లపదును కేంద్రమును స్వాధీనం చేసుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది.

ఈ ఫ్యాక్టరీని ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల కార్పొరేషన్ నడుపుతుందని మంత్రివర్గ సమావేశానంతరం ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియజేశారు. పుదుచ్చేరీ ప్రభుత్వానికి పెట్టుబడిమీద 3వర్ష వడ్డీఖర్చులనికూడా మంత్రివర్గం నిర్ణయించింది. ఆధునిక యంత్రాలతో కూడిన ఈ కేంద్రంలో 200మంది పని చేస్తున్నారు.

విద్యార్థి అరెస్టు

హైదరాబాదు, డిశంబరు 22 : విస్నవిలూరులోని ఒక కాఫీ హోటలుపై విద్యార్థులు దాడి చేసిన సందర్భంలో రామచంద్రరావుపేటలో ఒక విద్యార్థి ని పోలీసులు అరెస్టు చేశారు

విజయవాడ నైఎం పి ఎ గ్రౌండ్‌లో డా అచ్చమాంబ మెమోరియల్ బాలుర శిశుశాలయ భవనానికి కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీమతి సుశీలాఫుయ్యర్ పేడు శంకుస్థాపన చేశారు. వేదికపై వున్నవారు స్పీకర్ (మహాత్మాగాంధి కార్యదర్శిగా పనిచేసినవారు) కేంద్రమంత్రి డా కె. ఎల్. రావు.

కుష్ఠువుల డాక్టరుగారి రాక!

వైద్య శ్రీ గ్రంథే రఘురామగుప్తగారి పర్యటన

బొల్లి, మేహపుచ్చలు, మేహ పొడలు, మేహ గ్రంథులు, పక్షవాయువు, బోదలు, నపుంసకత్వము, పీచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము టి బి, డయాబెటిస్, (చక్కెరవ్యాధి) ముఖ వ్యాధులు పరిణామశూలలు (కడుపునొప్పులు) నన్నటివారు లాగుటకు మస్తు మొండివ్యాధులకు సలహాలు ఔషధములు ఇవ్వబడును. కేటలాగుకోరికపై ఉచితముగ పంపబడును.

డాక్టరు గారితో సంప్రదించుటకు రుసుము రూ. 5/-(ప్రాతిరోగులకు సలహా ఉచితము)

గమనిక.— ఔషధములు తీసుకొను గోరువారు డాక్టరుగారికి పూర్తి పైకము చెల్లించి తీసికొనవచ్చును. ఔషధములకు అర్డరిచ్చువారు డాక్టరుగారికి కనీసం రు. 20 లు అడ్వాన్సుగా చెల్లించిన, నిగత పైకమునకు ఔషధములు కంపెనీమండి వి.పి పంపబడును. ఇచ్చిన మందులు ఏ పరిస్థితులలోనువాపస్ తీసికోబడవు. తీసికొన్న అడ్వాన్సులు వాపస్ యివ్వబడవు.

డయాబెటిస్ (చక్కెర వ్యాధి) రోగులకు ముఖ్య గమనిక

ప్రస్తుతము డయాబెటిస్ మందు ఎందరికైనను మన్నయి చేయగలమని తెలుపుటకు సంతోషించుచున్నాము. పథ్యము లేకుండా యీ మందు సేవించవచ్చును. కోర్సు పూర్తి అయిన పిదప యీ వ్యాధి మరల రాదు.

అమ్మంపెట్టు— 27—12—66 మంగళ ఉ 6 గం నుండి సా. 4 గం. వరకు మైసూరు కేఫ్, వైలారోడ్డు. పోను 166

వరంగల్— 28—12—66 బుధ. ఉ. 9. గం. నుండి సా 6. గం వరకు ,హోటల్ నటరాజ, మెయిన్‌రోడ్డు.

హైదరాబాద్— 30—12—66 శుక్ర ఉ. 8 గం. నుండి సా. 5 గం. వరకు, శంకర్ షేర్ హోటలు, అప్‌జల్‌గంజ్.

కర్నూలు— 31—12—66 శని, ఉ. 9 గం. నుండి సా. 5 గం. వరకు ఎనిప్రకాశ్ లాడ్జింగ్ పోన్ 300.

బళ్లారి— 1—1—67 ఆది వ రు 2 గం. నుండి సా. 6 గం. వరకు, గార్డెన్ హోటలు, ఆదోనిబస్ స్టాండువద్ద, పోన్ 286.

అనంతపురం— 2—1—67 సోమ పగలు 2 గం నుండి మంగళవారం పగలు12గం నుండి మంగళవారం పగలు 12 గం. వరకు, శాంతినివాస రిఫ్రెషింగ్ రూమ్స్.

హిందూపురం— 4—1—67 బుధ ఉ 9 గం నుండి సా. 4 గం. వరకు వంజాండేశ్వరబిల్డింగ్సు.

ఫోన్ నెం. 22
పెల్రిగ్రూప్ "LEPSIN"(లెప్సిన్)
మార్కాపురం (P O.)
కర్నూలు జిల్లా (A P.)

ఇట్లు,
మేనేజర్,
అమరజ్యోతి ప్రొడక్ట్సు
పి. బి. నెం. 26

హోమియోపతి

తెలుగులోకూడ హోమియోపతి వైద్యముపై పోస్టల్ ట్యూషన్‌ద్వారా ఇవ్వగలము వైద్యంచేయుటకును, ప్రభుత్వమువారి 'B' రిజిస్ట్రేషన్‌నుసంపాదించ నెంచిన్నట్లయిన కును యిది మిక్కిలి ఉపయోగమైనది. వివరములుగల తెలుగు ప్రాస్పెక్టస్‌కొఱకు తిరిగవ తపాలాకును వ్రాయండి

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపత్స్
6, ఫ్రెంగ్లీ వీధి, మద్రాసు—1

ది ఇండియన్ స్టీల్ రోలింగ్ మిల్స్ లిమిటెడ్

"ఓరియంటల్ బిల్డింగ్స్"- ఆర్మీనియన్ వీధి, మద్రాసు- 1.

మద్రాసుకు సమీపమునగల మా కొత్త మిల్సునుండి హాట్ రోల్డ్ 47, 50, 53 × 16 mm నిర్మిత పొడవులో నేరుగా వేడిరోలింగుకు ఆర్డర్లు అంగీకరించబడును. వెంటనే వ్రాయండి.

లాభదాయకం అధునాతనం అయిన చిన్నతరహా కుటీర పరిశ్రమ కొద్ది పెట్టుబడితో ప్రారంభించండి.

కొద్ది పెట్టుబడితో పూర్తి కాలికంగానూ, సహాయ పరిశ్రమగానూ లాభదాయకమైన పరిశ్రమలు ప్రారంభించ దలచుకున్నవారు 'అధునాతన కుటీరపరిశ్రమలు' అన్న తెలుగు గ్రంథాన్ని (రెండవ ముద్రణ) చదవాలి లాభదాయకమైన లఘుపరిశ్రమలు, దీపావళి టపాకాయలు దొరుకు చోట్లు, ముడిసరుకు వాయిదాల పద్ధతిలో తెప్పించుకోవడం లఘుపరిశ్రమలకు ప్రభుత్వసహాయం పొందే రాయితీలు మొదలైన విషయాలు దీనిలో రంగావున్నాయి 960 పుటలు; 350 బొమ్మలు; గుడ్ బైండ్ వెలిధర రూ. 15-50, తపాలా ఖర్చు రూ. 1-85 ఇతర వివరములు ఇంగ్లీష్, మరాఠీ రూ 15-50, హిందీ రూ 14-50, గుజరాతి, మళయాళం, కన్నడం రూ 13.

COTTAGE INDUSTRY (NA-43) P B. 1262 Behind Recruiting office, Near Red Fort, Jamuna Road, Delhi-6 Telephone 262835



తామరా?

అమృతాంజన్ లిమిటెడ్‌వారి డెర్మల్ ఆయింట్‌మెంటు

రాస్తే అమోఘమైన గుణం ఇస్తుంది.

దురదలకు పాసిన కాళ్లకు కూడా బాగా పనిచేస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు బొంబాయి - కలకత్తా - ఢిల్లీ

JMT AM/DA 2819

కోమలమై మృదువైన ఉదయపు గులాబి పువ్వువంటి శరీర సౌందర్యానికి?

కేరళ రోజ్ సోపు

కేరళ సోప్స్ & ఆయిల్స్ లిమిటెడ్
సోప్ ఇన్‌స్టిట్యూట్ డివిజన్, కాలికట్-11.
(కేరళ ప్రభుత్వ సంస్థ)

FSISTA 5 KSO 214 TE

రుచి అద్వితీయం...



సిగరెట్టు చార్మినార్

అద్వితీయమైన రుచిలోగాని, కమ్మని వాసనలోగాని వేరే యే సిగరెట్టు కూడా చార్మినార్‌తో సరితూగదు రహస్యం, ప్రత్యేకంగా పండించి, మూడంతలు పరిపక్వమైన పొగాకులోను, చార్మినార్‌కు చెందిన ప్రత్యేక ఉత్పత్తి విధానంలోను ఉంది.

పొగాకు ఎంత శ్రేష్టమో, రుచి అంత శ్రేష్టము

చార్మినార్ ఇండియాలోకెల్ల గొప్ప సిగరెట్టు

వీర్ సుల్తాన్ తయారీ

CHVS 21 TL

సింహావలోకనం:

బలవంతపు పద్ధతులు: ప్రభుత్వం స్మృతి

జైగద్గురు శంకరాచార్య, సంత్ ఫతేసింగ్‌లు చేస్తున్న ఉపవాసాలను గురించి, స్టైగాన్ బవుద్దులు మాదిరిగా మంగళవారం నాడు ఆత్మాహుతి కావించుకుంటామని సంత్ ఫతేసింగ్ చేసిన బెదిరింపును గురించి శ్రీమతి గాంధి యిటీవల పత్రికా గోష్ఠిలో ఒక ప్రకటన చేశారు.

ఈ యిద్దరూ రెండు మతాలకు చెందిన ప్రముఖులు. వీరు తమ్ముతాము ఘోరంగా హింసించుకుంటున్నారు. ప్రధాని ప్రకటన సిద్ధాంతాల విషయంలో ఆమె అనుసరిస్తున్న దృఢ వైఖరిని, ఈ యిద్దరు పడుతున్న బాధ చూసి ఆమె పడుతున్న వ్యాకులత్వాన్ని స్పష్టంచేస్తుంది

ఉపవాసాలు, ఆత్మాహుతి ద్వారా ఒక బలంతోపెట్టి ఎవరూ తనను రాజకీయ చర్యను లేక పరిపాలనకు సంబంధించిన వర్యను తీసుకునేట్లు చేయలేరని ప్రధాని స్పష్టంగా, వివులంగా ప్రకటించారు. ఒకసారి విధానాన్ని ఇటువంటి పద్ధతులకు లొంగేట్టు చేశామంటే దేశం ప్రజాస్వామిక ప్రభుత్వానికి ఉద్వాసన చెప్పవలసి వుంటుందని ఆమె భావిస్తున్నారు. అది అక్షరాల నిజం.

గతించిన సంవత్సరాలలో పాలక పక్షం ఇదే వైఖరిని అవలంబించివుంటే ఈనాడు ఇటువంటి విపత్తి పరిస్థితి అసలు తలెత్తే వుండేది కాదేమో. ఆ మాట యిప్పుడు అనుకుని ప్రయోజనంలేదు కాని ఒక విషయాన్ని కొక్కి చెప్పాల్సివుంది. శ్రీమతి గాంధి లేక ఆమె ప్రభుత్వం దృఢవైఖరిని అవలంబించినికి నిశ్చయించుకున్నారు కాని ఇందులో ఆమె సంత్, శంకరాచార్య ప్రాణాలు వుండనీ లేకపోనీ అనుకోవటంలేదు. ఈ ఇద్దరు వాయుకుల విషయంలో ఆమె పడుతున్న వ్యాకులం స్పష్టంగానే కనబడుతున్నది. వారు తాము చేపట్టిన లోపనీయమైన పద్ధతిని విడనాడితే దేశానికి, తమ ప్రాణాలను పణంగా ఒడ్డిన లక్ష్యాలను సాధించడానికి ఇంతకన్న బాగా సేవ చేయగలరు ఈ విషయం వారు గుర్తించేట్టు చిట్టచివరకు వప్పించగలమని ఇప్పటికింకా ప్రధాని ఆశపడుతున్నారు

'పవిత్రమైన గోవు' ఆందోళనకు సంబంధించిన కార్యాచరణ సంఘం ఢిల్లీలో సమావేశమైంది జగద్గురు శంకరాచార్యకు ఈసంఘం ఉచితమైన, ప్రయోజనకరమైన సలహాలను యిస్తుందని అంతా ఆశిస్తున్నారు భాల్సా దివాన్ ప్రతినిధివర్గం ప్రధానిని, దేశీయాంగ మంత్రిని కలుసుకున్న అనంతరం అమృత్‌సర్‌లో సంత్‌ఫతేసింగ్‌ను కలుసుకున్నది సంత్‌కు ఏదోవిధంగా నచ్చచెప్పి ఆయన ఉపవాసదీక్షను విరమింపచేట్టు చూడడానికి ఈ ప్రతినిధి వర్గం చేస్తున్న కృషి మెచ్చుకోతగ్గది అయితే అదే సంగతిని పవిత్రమైన స్వర్ణ దేవాలయంలో ఆయన చుట్టూ చేరివున్న వలువురి విషయంలో చెప్పుకోలేం. వీరిలో వలువురు దురదృష్టవశాత్తు మూర్కమైన పట్టుదల కలవారు. వీరు సంత్ ఎంత మాత్రం లొంగకుండా వుండేట్టు ఆయనకు పురి ఎక్కించాలని చూస్తున్నట్టు కనబడుతున్నారు.

మంగళవారం నాడు సంత్ తలపెట్టిన దారుణం తప్పిపోవటం అన్నది ఆయన అనుయాయులు నిర్వహించే భూమికపైన కన్న ఆయన స్వంత వివేకంపైనే ఎక్కువగా ఆధారపడి వుంటుంది ఆ మాటకొస్తే సంత్ మాట వెనక్కితీసుకునే మనిషి కారు. ఇది యిలా వుండగా జాతీయ శ్రేయస్సు, పంజాబులో మత సామరస్య సాధనలనే ద్వంద్వలక్ష్యాలు ఆయనకు ప్రియమైనవి. ఆత్మాహుతిని జరుపుకోవడానికే నిశ్చయించుకుంటే తనకు ప్రియమైన ఈ రెండు లక్ష్యాలు అత్యధికంగా దెబ్బ తినవచ్చుననే సంగతిని సంత్ కాలాతీతం కాకముందే గుర్తించగలరని ఆశించటం పేరాస కాదు.

అంతా మంచే జరుగుతుందని ఆశిస్తూనే ఎటువంటి దుష్ట పరిణామాన్నయినా ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా వుండాలి. భావోద్రేకాలు ఎంత పెచ్చు పెరిగినప్పటికీ భారతీయులు తమ దేశంయొక్క వున్నత ప్రయోజనాలను మర్చిపోరు. ఈ విశ్వాసం ప్రభుత్వం యొక్క దృఢసంకల్పానికి బలాన్ని యిస్తుంది.

* * *

ఉపవాసాలు చేస్తామని, ఆత్మహత్యలు చేసుకుంటామని ప్రజలు చేసే బెదిరింపుల విషయంలో ప్రభుత్వం ఇటువంటి నిర్ణయానికి రాకముందు ఎంతో ఆలోచించింది. కాని న్యూఢిల్లీలో ఇంచుమించు రోజూ తీసుకుంటున్న అనేకమైన గడ్డు నిర్ణయాల విషయంలో ప్రభుత్వం ఆపామాషీగా వ్యవహరించటం చూస్తే ఎంతైనా ఆశ్చర్యం వేస్తుంది ప్రభుత్వం తన నిర్ణయాలవల్ల రాగల పరిణామాలను గురించి పట్టించుకుంటున్నట్టే కనబడదు.

ఇందుకు బ్రహ్మాండమైన ఉదాహరణ ఒకటి వున్నది. అది విరమిస్తున్న లోక్‌సభ మార్చి మధ్యలో నుండి ఏప్రిల్ మొదట్లో దాకా 'లేమ్‌డక్' సమావేశాలు జరపాలని ప్రభుత్వం నిర్ణయించిన తీరు మంత్రివర్గం ఎటువంటి చర్చా జరపకుండానే ఈ ప్రతిపాదనను ఆమోదించినట్టు తెలుస్తున్నది ఇటువంటి నిర్ణయాన్ని తీసుకోవడానికి మంత్రివర్గం నిద్రాణస్థితిలో వుండటమే కారణం అనిపిస్తుంది ఇదివరలో సాధారణ ఎన్నికలు జరిగినప్పుడల్లా ఇటువంటి సమావేశాలు జరిగాయి అందువల్ల ఇప్పుడు మాత్రం ఎందుకు జరుపుకోకూడదు అనుకున్నారు. అంతేకాని క్రిందటిసారికి, యిప్పటికీ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయనే విషయం ఎవరికీ తట్టినట్టు లేదు

ఇదివరలో మూడుసార్లు జరిగిన 'లేమ్‌డక్' సమావేశాలు, ఈసారి జరగబోయే వాటికి మధ్య ముఖ్యమైన తేడా ఒకటివున్నది. స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ తన భార్య కమల విషయంలో చెప్పిన మాటలను ఎరువు తెచ్చుకోవాలంటే ఆయన 'ఇంకలేరు' శ్రీ నెహ్రూ జీవితకాలంలో కొత్త పార్లమెంటులో కాంగ్రెసు పార్టీకి ఎవరు నాయకుడుగా వస్తారనే విషయాల్లో ఎవరికీ అణుమాత్రమైనా సందేహం వుండేదికాదు ఈసారి అలా లేదు నాయకత్వ సమస్య [illegible] వున్నది. ఈసారి మళ్ళా నాయకత్వానికి పోటీ చేయాలనే సంకల్పం వున్నదనే [illegible] శ్రీ మొరార్జీ దేశాయ్ ఎన్నడూ దాచిపెట్టి లేదు మూడో అభ్యర్థి కూడా నిలబడే అవకాశం వున్నట్టు ప్రధాని సలుగురిలోను వప్పుకున్నారు.

ఈ పరిస్థితులో, ఫిబ్రవరి 25 వ తేదీ నాటికి ఎన్నికలు పూర్తయినప్పుడు కొత్త లోక్‌సభ ఎంతలేదన్నా ఏప్రిల్ ప్రారంభం వరకు సమావేశం కాకుండా వుండాలనటం మంచిదికాదు. ఇది హానికరమైన పద్ధతి కొత్త లోక్‌సభలోని కాంగ్రెసు సభ్యులు న్యూఢిల్లీలో సమావేశమైతేనే కాని పార్టీకి కొత్త నాయకుని ఎన్నుకోవటం వీలుపడదు ఈ సమస్యను, ముఖ్యంగా నిరమిస్తున్న కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కళ్ళాలను చేబూనివున్న సమయంలో, నెల్లాళ్ళకుపైగా వేల్చకుండా వుంచితే అన్నిరకాల దుష్ట ప్రచారానికి, ఎత్తులకు దారి నివ్వటం జరుగుతుంది ఇంతవరకు ఇటువంటి ప్రచారం, ఎత్తులు రాష్ట్ర రాజధానులకు మాత్రమే పరిమితమై వున్నాయి

ఇటువంటి అనుచిత పరిణామం ఏర్పడే అవకాశాన్ని తొలగించాల్సి వున్నది. అప్పటికైనా తొలి నిర్ణయాన్ని మార్చుకుని, మార్చి ప్రారంభంలో కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కొత్త నాయకుని ఎన్నుకోవచ్చును అటువంటి నిర్ణయం చేసుకోవడానికి కంకసమయం మించిపోలేదు. నాయకుని ఎన్నుకున్నాక కొత్త పార్లమెంటు కొద్ది వారాల పాటు ప్రభుత్వ నిర్వహణకు సంబంధించిన ఖర్చులపై వోటు చేయడానికి సమావేశం కావచ్చును ఈ సమావేశాల్లో మామూలు బడ్జెటులను సమర్పించటం, వాటిని ఆమోదించటం చేయవచ్చును

500 సభ్యులు ప్రమాణ స్వీకారం చేయడానికి కొన్ని రోజులు పడతాయని, అందువల్ల నిర్వహణకు సంబంధించిన ఖర్చులపై వోటింగు జరపటం ఆర్థిక సంవత్సరంయొక్క చివరి రోజు మార్చి 31 వ తేదీలోగా సాధ్యం కాకపోవచ్చునని, అందువల్ల 'లేమ్‌డక్' సమావేశాలు అనివార్యమని వాదించటం కుంటి సాకు చెప్పటమే.

* * *

సాధారణ ఎన్నికల సందడిలో చతుర్థ ప్రణాళికను గురించి ఎవరూ మరిచిపోకుండా ఆమాటకొస్తే చతుర్థ ప్రణాళికయొక్క 'తుది స్వరూపం పరిణామం' గురించి పత్రికా దేశమంతా శీఘ్రమైన వాగ్వివాదాలు చెలరేగుతున్నాయి

విధాన నిర్ణేతలలో కొందరు చతుర్థ ప్రణాళికకు ఎన్నికల అనంతరం మాత్రమే తుది స్వరూపాన్ని యివ్వాలని అభిప్రాయపడుతున్నారు కాని చేతిలో ఒక ప్రణాళిక లేకుండా పాలకపక్షం ఎన్నికలలో ప్రవేశించటం తప్పు అని శ్రీ అశోక్‌మెహతా అభిప్రాయపడ్డారు. చిట్టచివరకు ఆయనసూచనే నెగ్గింది ప్రధాని ఆయనను సమర్థించటమే దీనికి చాలావరకు కారణం ఇప్పుడు ప్రణాళికను తయారుచేయడానికి జనవరి 10 వ తేదీని ఆఖరు తేదీగా నిర్ణయించారు

అందువల్ల యోజన భవన్‌లో చతుర్థ ప్రణాళిక ముసాయిదాకు నిర్మయించిన ప్రస్తుత పెట్టుబడిని తగ్గించటం తప్పని సరి అని భావిస్తున్నవారు, రు 24,000 కోట్ల పెట్టుబడిని పెంచవలసివస్తే రు దానికి వున్నదున్నట్టు ఉపయోగపడే విధంగా పెట్టుబడి పెట్టవలసివస్తే రు 24,000 కోట్ల పెట్టుబడి అంటే తక్కువగా వున్నమాట నిజమే కాని అసలు తగదు ప్రభుత్వరంగంలోని రు. 16,000 కోట్ల పెట్టుబడిని గురించి జరుగుతున్నది చిన్న ప్రణాళిక కావాలంటున్నవారిలో ఒకరు శ్రీ అశోక్‌చౌధురి అయిన ప్రభుత్వరంగంలో అనుకున్న స్థాయిలో పెట్టుబడిపెట్టడం సాధ్యంకాదని భావిస్తున్నారు పెద్ద ప్రణాళిక కావాలంటున్నవారిలో శ్రీ నెహతా ప్రముఖులు

విదేశీ సహాయం ఎంతవస్తుందో నిస్చయంగా చెప్పలేకపోతున్నారు ఈ పరిస్థితి ప్రభుత్వం అంగీకరించింది పరిస్థితి చాల తీవ్రంగా వున్నదని కొందరు అంటున్నారు దురాపూర్ ఉక్కుకర్మాగారం విస్తరణకు సహాయంచేసే విషయంలో బ్రిటన్ వైఖరిని మార్చుకున్నది కాని బ్రిటిష్ పెట్టుబడి ప్రణాళిక కావాలంటున్నవారి ఉత్సాహంపై దెబ్బతీయదు కేవలం ప్రణాళిక ప్రారంభానికి ఆర్థికపరమైన కార్యక్రమాలు పెట్టుబడులు అంటే అంటున్నారు. చతుర్థ ప్రణాళికలో పెట్టిన ఆలస్యాన్ని ఉత్పత్తికి చాలినన్ని అవసరాలు తీరడానికి పనిచేస్తుందనే విజ్ఞప్తి పిలుపైన వినబడటం లేదు.

ఈ వివాదంలోని ప్రత్యేకమైన విషయం స్వదేశీ ద్రవ్యాధారాలకు సంబంధించిన విషయం తుదిలో సాధ్యమైనంత ఎక్కువ కృషి చేయటమే దేశం చేయవలసిన కనీసకర్తవ్యం అని ప్రధాని అన్నారు అదే మాటలో ప్రతిధ్వనిస్తారు. కాని ఇందులో వున్న చిక్కు ఏమిటంటే ప్రణాళికా మంత్రి నిర్ణయించిన కనిష్ట పరిమితి ఆర్థికమంత్రి దృష్టిలో గట్టు పరిధిగా ఉన్నదనేదానితో ఎక్కువగా వున్నది ద్రవ్యాధారాలకు సంబంధించిన వివాదం చివర పడవు అని గింది రాష్ట్రాలు తమవంతుకు నిర్ణయించిన ఒడిన డబ్బును సేకరించగలిగాయి. ఇప్పుడు కాళ్ళీడుస్తున్నది కేంద్రమే.

మన ఆర్థిక సంక్షోభానికి సంబంధించిన వార్షిక ప్రణాళిక పెట్టుబడిని గురించి జరుగుతున్న వివాదం సముద్రంలో నీటిబొట్టు అని చెప్పకోవాలి. సర్దుబాటు వార్షిక ప్రణాళిక పెట్టుబడి దాదాపు రు. 2100 కోట్లు వున్నది. మన వార్షిక ప్రణాళిక పెట్టుబడి యింతకన్నా కొద్దిగా తక్కువ ఉండాలని శ్రీ అశోక్‌చౌధురి అనే అన్నారు. అదేమంటే లంగిలోస్తే చతుర్థ ప్రణాళిక పెట్టుబడిని తగ్గించివేస్తే అవుతుంది ఎందుకంటే వార్షికాభివృద్ధి వ్యయం ముందు సంవత్సరాలలో పెట్టుబడిపెట్టిన పెద్దదనికి ఒక పద్ధతి వున్నది అందువల్ల మన వార్షిక ప్రణాళిక పెట్టుబడి కనీసం రు 2600 కోట్లు కైవారంలోపలన్న చతుర్థ ప్రణాళికలోని రు 16,000 కోట్ల ప్రభుత్వ పెట్టుబడి లక్ష్యాన్ని చేరుకోవటం సాధ్యంకాదు శ్రీఅశోక్ చౌధురి వార్షికప్రణాళిక రు 2100 కోట్లు ఉండాలన్నారు మరో రు 500 కోట్లను ఎలాగలా సంపాదించాలని ఆయనను గట్టిగా పట్టి పేస్తున్నారంటే ఆశ్చర్యకరమే ఆ పని చేయడానికి ఆయన మన్ప కోవటంలేదు నిరంకుశంగా పెద్దపెట్టున పన్నులు వేయవలసిన పరిస్థితిని తాను తన తర్వాత వచ్చే ఆర్థికమంత్రికి అప్పచెప్పకపోవచ్చు అని ఆయన అంటున్నారు

రాజకీయ క్షీణపరిస్థితిని చెప్పిపెట్టకుండా శ్రీమతి గాంధి ఈ తగాదాను పరిష్కరించగలరో, లేదో చెప్పటం కష్టం కాని ఒక విషయాన్నిమాత్రం చెప్పగలం ఈ విషయంలో నిర్ణయాన్ని తీసికొనటం వాయిదా వేస్తే వచ్చే నష్టమే పెద్దదవుతుంది వాయిదా వేయటంతప్పని పరిస్థితి వస్తుందని కనిపిస్తున్నది ఎందుకంటే ప్రణాళికను అమోదించవలసింది జాతీయాభివృద్ధిమండలి ఈ మండలి సమావేశానికి ముఖ్యమంత్రులు హాజరుకావలసివున్నారు జాతీయాభివృద్ధిమండలి సమావేశానికి ఇది పరిధిలో జనవరి 21 వతేదీని నిర్ణయించారు కనుక దీని రద్దుచేయటంజరిగింది కొత్త తేదీ ఇంకా నిర్ణయించలేదు.

* * *

మక్తాయిదవు కాంగ్రెసు పార్టీ కేంద్ర ఎన్నికలసంఘం ఎంతో తటపటాయించి 80 సంవత్సరాల వయస్సు దగ్గిరపడుతున్న కారణంగా ఆంధ్ర ఎం ఎల్ ఏ ఒకరిని తప్పించటం జరిగింది కాని ఆయనస్థానంలో ఎంపికచేసిన అభ్యర్థి వయస్సు 81 సంవత్సరాలని యిప్పుడు కేంద్ర ఎన్నికలసంఘం కనిపెట్టింది ("స్టేట్‌మన్" సౌజన్యంతో)

పేదవారికి కుటుంబ నియంత్రణ ప్రయోజనాలు

ప్రచారంచేయాలని కర్నూలుజిల్లా కలెక్టరు సూచన: రాయలసీమలో కుటుంబనియంత్రణోత్సవాలు: శిబిరాలు

(స్వకీయ విలేకరి)

కర్నూలు, డిసెంబర్ 24: కుటుంబ నియంత్రణవలన ప్రయోజనాలను పేదవారికి ప్రచారం చేయాలని జిల్లా కలెక్టరు శ్రీ కె.వి. సుబ్బన్న సూచించారు

కుటుంబ నియంత్రణ వారోత్సవాల ముగింపు సందర్భంగా ఆనాలు 19 వ తేదీన యిక్కడ జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, కుటుంబ నియంత్రణ ముఖ్యంగా గ్రామాలలో జరుగాలని కలెక్టరు అన్నారు.

జిల్లా వైద్య శాఖాధికారి శ్రీ పి. రామాధారరాజు స్వాగతం చెబుతూ, ఈ జిల్లాలో కుటుంబ నియంత్రణకు పేదవారే ముందుకు వస్తున్నారని, ఈ విషయంలో పురుషులు కంటే స్త్రీలే ముందుకు వస్తారని చెప్పారు.

అంతకుముందు డా గాన్, కర్నూలు సమితి అధ్యక్షుడు శ్రీ ఎన్ రామకృష్ణారెడ్డి, శ్రీ పేరాల కొండయ్య తదితరులు ఉపన్యసించారు మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ వెన్నయ్య వందన సమర్పణ చేశారు

ఈ ఉత్సవాల సందర్భంగా ఒక్కడ మహిళా సమాజంలో వంటల పోటీలు లూప్ శిబిరము నిర్వహించబడినవి

పెద్దనూరులో

పెద్దనూరులో ప్రాథమిక ఆరోగ్యకేంద్రపు వార కుటుంబ నియంత్రణ పునర్భరణ శిక్షణ శిబిరమును నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్లు 27 మంది పురుషులకు వేసెక్టమీ ఆపరేషన్లు చేశారు 78 మంది స్త్రీలకు లూప్‌లను అమర్చారు.

బనగానపల్లి సమితిలో

బనగానపల్లి పంచాయతి సమితియందు పలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ఆధ్వర్యమున యీనెల 5 నుండి 19 వ తేదీవరకు "కుటుంబ నియంత్రణ పక్షోత్సవము" జరుపబడినది. బనగానపల్లి ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారులు లూపులు అమర్చుటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందికి సహకరించారు. కర్నూలుజిల్లా ఆరోగ్య శాఖాధికారి వాసెక్టమీ ఆపరేషన్లు చేయటంలో సహకరించారు బనగానపల్లి, ఆళ్ళకు, పలుకూరు మరియు టంగుటూరు కేంద్రములందు 25 వాసెక్టమీ ఆపరేషన్లు చేశారు. 81 మంది స్త్రీలకు లూప్‌లు అమర్చారు.

కుటుంబ నియంత్రణము గురించి అన్ని గ్రామములందు ప్రచారము చేశారు.

18 వ తేదీన పలుకూరు గ్రామమందు బహిరంగసభ జరిగింది డా దామోదరం (కర్నూలుజిల్లా ఆరోగ్య శాఖాధికారి) అధ్యక్షత వహించారు. వారు డా. పిరబ్బవారి, డా సిద్దిక్, శ్రీ వాగిరెడ్డిగార్కు కుటుంబ నియంత్రణ అవశ్యకతను వివరించారు.

కుటుంబ నియంత్రణమునకు సంబంధించిన సిల్లులు, నాటకముల ప్రదర్శించారు.

కోడూరు పంచాయతి ప్రాంతంలో

కోడూరు పంచాయతీప్రాంతంలో కుటుంబ నియంత్రణోత్సవములు జరిపారు. ఈ సందర్భంగా 40 మంది యువతి యువకులకు కుటుంబ నియంత్రణక్రింద శిక్షణయిచ్చారు కోడూరు పంచాయతిబోర్డు అధ్యక్షులు శ్రీ దరిశా రమణయ్య శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవము చేశారు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ పి. నరసింహులు, డా. శామ్యులు కుటుంబ నియంత్రణ అవశ్యకతనుగురించి ఉపన్యసించారు. 15 వ తేదీన జరిగిన ఒక రంగసభకు కదపల్లా వైద్య శాఖాధికారి డా టి. అంజనేయులు అధ్యక్షత వహించి వేసెక్టమీ చేయించుకొన్న ఒక యువకుని ప్రశంసించి, దానిని గురించి మంచిచెప్పారు అతనిచేత ప్రసంగించారు.

శ్రీయుతులు యం నరసయ్య, పి. నరసింహులు, యస్. వి. చంద్రరాజు, కానల సుబ్బరాయుడు ఉపన్యసించారు. డా. శ్రీమతి టి సరోజాక్షమ్మ శిక్షణ పొందిన వారికి పతకములను పంచిపెట్టారు. డా యం. హమీద్ మెహిద్దీన్ వందన సమర్పణచేశారు. కోడూరు జిల్లాపరిషత్ హైస్కూల్ కెంపరి పాఠశాల విద్యార్థులు "కుటుంబ భారము" అనునాటికను చక్కగా ప్రదర్శించారు. డాక్టరు కె పుష్పావతి 50 మందికిపైగా స్త్రీలకు లూపులు అమర్చారు డా యం. హమీద్ మెహిద్దీన్ 25 మందికి వేసెక్టమి ఆపరేషన్లు చేశారు.

గోరంట్లలో

హిందూపురం తాలూకా గోరంట్ల గ్రామంలో ఈనెల 17 నుండి 19 వ తేదీవరకు కుటుంబ నియంత్రణ శిక్షణ శిబిరం కొనసాగింది 7మంది పండితులు సమితి స్పెషల్ గ్రేడు బి డి ఒ. శ్రీ యం సీతారామరెడ్డి అధ్యక్షతన జరిగింది. శిబిరమునకు గ్రామపంచాయితి సర్పంచ్ శ్రీ ఎ. నారాయణరావు ప్రారంభోత్సవం చేశారు.

గ్రామ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డా కె జి. కుప్పస్వామి శ్రీ వాగి రాజరావు కుటుంబ నియంత్రణ పరికరముల ప్రదర్శనశాలకు ప్రారంభోత్సవము కావించిన శ్రీ సీతారామరెడ్డి పుష్పమాలాలంకృతులను కావించి సత్కారం చేశారు.

గ్రామసర్పంచ గంగమ్మ దైవప్రార్థనచేశారు. శ్రీ శ్యామసుందరరావు, శ్రీ కృష్ణమూర్తి గారలు ప్రసంగించారు

డా. కుప్పస్వామి వేసెక్టమీ, స్టెరిలైజేషన్ పద్ధతులను, అధిక సంతానోత్పత్తి నివారణ పద్ధతులను, శస్త్ర చికిత్సా విధానములు, రుబ్బరు తొడుగులు, మాత్రలు వాడడం మున్నగు విషయములను చిత్రపటములతో వివరించారు.

కార్వేటి నగరంలో

కార్వేటి నగరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యమున యిటీవల నిర్వహించబడిన కుటుంబ నియంత్రణ పునశ్చరణ శిక్షణ శిబిరమును నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్లు 27 మంది పురుషులకు వేసెక్టమీ ఆపరేషన్లు చేశారు 78 మంది స్త్రీలకు లూప్‌లను అమర్చారు.

బనగానపల్లి సమితిలో

బనగానపల్లి పంచాయతి సమితియందు పలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ఆధ్వర్యమున యీనెల 5 నుండి 19 వ తేదీవరకు "కుటుంబ నియంత్రణ పక్షోత్సవము" జరుపబడినది. బనగానపల్లి ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారులు లూపులు అమర్చుటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందికి సహకరించారు. కర్నూలుజిల్లా ఆరోగ్య శాఖాధికారి వాసెక్టమీ ఆపరేషన్లు చేయటంలో సహకరించారు బనగానపల్లి, ఆళ్ళకు, పలుకూరు మరియు టంగుటూరు కేంద్రములందు 25 వాసెక్టమి ఆపరేషన్లు చేశారు. 81 మంది స్త్రీలకు లూప్‌లు అమర్చారు.

కుటుంబ నియంత్రణము గురించి అన్ని గ్రామములందు ప్రచారము చేశారు.

18 వ తేదీన పలుకూరు గ్రామమందు బహిరంగసభ జరిగింది డా దామోదరం (కర్నూలుజిల్లా ఆరోగ్య శాఖాధికారి) అధ్యక్షత వహించారు. వారు డా. పిరబ్బవారి, డా సిద్దిక్, శ్రీ వాగిరెడ్డిగార్కు కుటుంబ నియంత్రణ అవశ్యకతను వివరించారు.

కుటుంబ నియంత్రణమునకు సంబంధించిన సిల్లులు, నాటకముల ప్రదర్శించారు.

కోడూరు పంచాయతి ప్రాంతంలో

కోడూరు పంచాయతీప్రాంతంలో కుటుంబ నియంత్రణోత్సవములు జరిపారు. ఈ సందర్భంగా 40 మంది యువతి యువకులకు కుటుంబ నియంత్రణక్రింద శిక్షణయిచ్చారు కోడూరు పంచాయతిబోర్డు అధ్యక్షులు శ్రీ దరిశా రమణయ్య శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవము చేశారు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ పి. నరసింహులు, డా. శామ్యులు కుటుంబ నియంత్రణ అవశ్యకతనుగురించి ఉపన్యసించారు. 15 వ తేదీన జరిగిన ఒక రంగసభకు కదపల్లా వైద్య శాఖాధికారి డా టి. అంజనేయులు అధ్యక్షత వహించి వేసెక్టమీ చేయించుకొన్న ఒక యువకుని ప్రశంసించి, దానిని గురించి మంచిచెప్పారు అతనిచేత ప్రసంగించారు.

శ్రీయుతులు యం నరసయ్య, పి. నరసింహులు, యస్. వి. చంద్రరాజు, కానల సుబ్బరాయుడు ఉపన్యసించారు. డా. శ్రీమతి టి సరోజాక్షమ్మ శిక్షణ పొందిన వారికి పతకములను పంచిపెట్టారు. డా యం. హమీద్ మెహిద్దీన్ వందన సమర్పణచేశారు. కోడూరు జిల్లాపరిషత్ హైస్కూల్ కెంపరి పాఠశాల విద్యార్థులు "కుటుంబ భారము" అనునాటికను చక్కగా ప్రదర్శించారు. డాక్టరు కె పుష్పావతి 50 మందికిపైగా స్త్రీలకు లూపులు అమర్చారు డా యం. హమీద్ మెహిద్దీన్ 25 మందికి వేసెక్టమి ఆపరేషన్లు చేశారు.

గోరంట్లలో

హిందూపురం తాలూకా గోరంట్ల గ్రామంలో ఈనెల 17 నుండి 19 వ తేదీవరకు కుటుంబ నియంత్రణ శిక్షణ శిబిరం కొనసాగింది 7మంది పండితులు సమితి స్పెషల్ గ్రేడు బి డి ఒ. శ్రీ యం సీతారామరెడ్డి అధ్యక్షతన జరిగింది. శిబిరమునకు గ్రామపంచాయితి సర్పంచ్ శ్రీ ఎ. నారాయణరావు ప్రారంభోత్సవం చేశారు.

గ్రామ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డా కె జి. కుప్పస్వామి శ్రీ వాగి రాజరావు కుటుంబ నియంత్రణ పరికరముల ప్రదర్శనశాలకు ప్రారంభోత్సవము కావించిన శ్రీ సీతారామరెడ్డికి పుష్పమాలాలంకృతులను కావించి సత్కారం చేశారు.

గ్రామసర్పంచ గంగమ్మ దైవప్రార్థనచేశారు. శ్రీ శ్యామసుందరరావు, శ్రీ కృష్ణమూర్తి గారలు ప్రసంగించారు

డా. కుప్పస్వామి వేసెక్టమీ, స్టెరిలైజేషన్ పద్ధతులను, అధిక సంతానోత్పత్తి నివారణ పద్ధతులను, శస్త్ర చికిత్సా విధానములు, రుబ్బరు తొడుగులు, మాత్రలు వాడడం మున్నగు విషయములను చిత్రపటములతో వివరించారు.

కార్వేటి నగరంలో

కార్వేటి నగరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యమున యిటీవల నిర్వహించబడిన కుటుంబ నియంత్రణ పునశ్చరణ శిక్షణ శిబిరం ప్రారంభోత్సవం శ్రీ ఇ. వి. గోపాలరాజు అధ్యక్షతన జరిగినది. డాక్టర్లు, శ్రీ ఆర్. రాజేంద్రనాయుడు, జి. గంగిరెడ్డి, ఎం. గోవిందరాజాగార్లు ఆరోగ్యకేంద్రం సిబ్బంది ఉపన్యసించారు.

ఆరారు లోజన శ్రీ పి. నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో, శిక్షణ పొందిన 40 మందికి శ్రీ సి. వరదకుట్టి యోగ్యతా పత్రాలను పంచిపెట్టారు. శ్రీ సి. వసంతరావు తదితరులు ప్రసంగించారు.

న్యూఢిల్లీలో తెలుగు నాటకి ప్రదర్శన

న్యూఢిల్లీ, డిసెంబర్ 22 : న్యూఢిల్లీ దక్షిణ భారత ఆటల సమాఖ్యవారు యిటీవల యిక్కడ శ్రీ రావి కొండలరావు రచించిన "మాటే తప్పినబండి" నాటకాన్ని ప్రదర్శించారు ఇందులో శ్రీ కె. వి. మూర్తి, శ్రీ ఎస్ ఏ ఎల్ నరసింహం, శ్రీ పి. విశర్మ, శ్రీ ఎం ఎస్ ప్రసాదరావు, శ్రీ టి వి సుబ్రహ్మణ్యం, డా ఎస్ కె రావు, శ్రీ ఎం రామస్వామి, కుమారి దేవరాజ అరుణ నటించారు. శ్రీ టి వి సుబ్రహ్మణ్యం దర్శకత్వం వహించారు.

హాస్యరస ప్రధానమైన యీ నాటకాన్ని రెండు రోజులా తిలకించిన ప్రేక్షకులు టి నటుల నాటకచాతుర్యాన్ని, సమాజ కృషిని మెచ్చుకున్నారు రంగాలంకరణ ఆకర్షణీయంగా వుంది భారత రాజధానిలో సమారు దశాబ్దంగా కళాసేవ చేస్తున్న సమాజాన్ని యీ ప్రదర్శన గర్వకారణం అనడంలో అతిశయోక్తి లేదు.

ఈ 27 న పుష్పగిరికి కంచి పీఠాధిపతి రాక

కడప, డిసెంబర్ 24: కంచి పీఠాధిపతి వారి బృందము యీనెల 27 వ తేదీ సాయంత్రం 6 గంటలకు పుష్పగిరికి వస్తారు. పుష్పగిరి పీఠాధిప అష్టోత్తరమునకై కంచి స్వామిజీ, జానియర్ స్వామిజీ పుష్పగిరికి వస్తున్నారు (స్వ. వి.)

ప్రజాస్వామ్య రక్షణ ఇందిర ఉద్బోధ

అంతిమశ్వాస్, డిసెంబరు 23: ప్రజాస్వామ్యం, సామ్యవాదం, లౌకిక వ్యవస్థల రక్షణకు సమైక్యకృషి జరుపవలసిందని ప్రజలకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విజ్ఞప్తి చేశారు

బల్బార్‌లో ఎన్నికల ప్రచారసభలో ఆమె మాట్లాడుతూ భారత్ దురాక్రమణ ప్రమాదాన్ని ఎదుర్కొన్నప్పుడు దేశంలో కావచ్చిన ఐక్యత అరిగి యిప్పుడు పార్టీల్లోనూ పెచ్చిన్నకర శక్తులు తిరిగి తలయెత్తుతున్నాయని వాటిని అణచి వేసేందుకు సమైక్య కృషి జరగాలని ఆమె ఉద్బోధించారు.

చతుర్థ ప్రణాళిక గురించి ఆమె ప్రస్తావించి ముఖ్యంగా కొన్ని కార్యక్రమాలు తగ్గించవలసి వుంటుందని సూచించారు.

విశ్వభారతి కేంద్ర గ్రంథాలయ భవన నిర్మాణానికి శ్రీమతి ఇందిరాగాంధి నేడు శంకుస్థాపన చేశారు ఇప్పటి పూర్వపల్లి నవ కార్యాలయం ముందే గ్రంథాలయ భవనం నిర్మించబడుతుంది

శ్రీమతి ఇందిరాగాంధి తన పనంగ్రమంలో శాంతినికేతన్‌లో తన విద్యాభ్యాసం లోజరిగిన ప్రస్తావించి అప్పటి గ్రంథాలయ భవనం కొరత ఇప్పటికీ తీర్చబడడం ఆనందదాయకమన్నారు

భవన నిర్మాణానికి 15 లక్షల రూపాయల వ్యయం కాగలదని అంచనా చేశారు

విశ్వభారతి లో ప్రస్తుతం 2,50,000 గ్రంథాలు, 12,000 వారపత్రికలూ వున్నాయి 1901 లో గ్రంథాలయం ప్రారంభించబడింది.

ఆసియా అభివృద్ధి బ్యా

ఆర్థిక వ్యవస్థలో మార్పులు: అధ్యయనం అవశ్యకత

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అశోక మెహతా స్నాతకోపన్యాసం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 23 దేశ ఆర్థిక వ్యవస్థలో రోజురోజుకు సంభవిస్తున్న మార్పులు, పారిశ్రామికాభివృద్ధి, పట్టణ ప్రాంతాల అభివృద్ధి దామాషా, సాంఘిక సాంకేతిక రంగాలలో మనము సాధిస్తున్న నూతన కల్పనల అంతరార్థాలను, వాటి ఫలితాల గురించి యువకులు ఆలోచించాలని కేంద్ర ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ అశోక్ మెహతా విజ్ఞప్తి చేశారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో స్నాతకోపన్యాసం యిస్తూ, యువకులు నూతన కల్పనలను, అనుగుణ్యతను సంస్కరించాలని ఆయన అన్నారు

శ్రీ అశోక్ మెహతా తమ ప్రసంగంలో యింకా యిలా అన్నారు. "ఈ 'అనుగుణ్యత' ప్రజలకు, ముఖ్యంగా య వతరం వారికి క్రమంగా పంక్రమిస్తున్నది అంటే, అనుగుణ్యతా శక్తులు, ఆచారతత్వము, అవదానీన్యము అనే వాటికి దేశంలో వస్తున్న మార్పుల విషయంలో ప్రమేయం లేకుండా పోయిందని కాదు మనలను తప్పనిసరిగా మార్పుల నుడి గుండంలోకి యీడ్చే శక్తులు పనిచేస్తున్న రంగంలోకి మనము ప్రవేశించాము. ఇందులో సందేహము లేదు పూర్తిగా మారిన వ్యక్తిత్వముతో మాత్రమే మనము యీ నుడి గుండములో నుండి బయటికి రాగలము అయితే మనము వెనుకటి సంగతులను కూడా జ్ఞాపకముంచుకోవాలి.

సుందర నగరమైన హైదరాబాద్ మన భూత, భవిష్యాల మధ్య వారిధి వంటిది మన దేశంలో ప్రాత క్రొత్తల కలయిక కొద్ది నగరాలలో మాత్రమే స్థగును ప్రాచీనత క్రొత్తదనానికి అవకాశము ఇవ్వడం, వర్తమానం వెనుకటి చిహ్నాలను వుండ నివ్వటం ఒక్క హైదరాబాద్ నగరంలో మాత్రమే కన్పిస్తుంది ఇది విచిత్రమైన విషయం ఈ చైత్రిత్రినే— గతమును జ్ఞాపకముంచుకుంటూ భవిష్యత్ వైపు మాడటమును హైదరాబాద్ వంటి నగరాలు మనకు నేర్పాయి ఈ విషయాన్ని కొంత వరకైనా నేర్చుకున్న మీరు నగర్యంగా యీ విశ్వవిద్యాలయంనుండి బయటికి పోతున్నారనుకుంటాను. మీకు జయమగుగాక యని ఆకాంక్షిస్తున్నాను

ప్రతికొత్తల కలయికను, కోపతాపాలు లేని సాంఘికమార్పులను, విద్వేషరహితంగా మానసికమార్పును మాత్రమే నేను కోరుతున్నాను వీటిని సాధించడం కష్టమని నాకు తెలుసు. అయితే మన యువకులను నిరాశపరచేదిమాత్రం నేను నేర్చుకోలేదు.

శ్రీ మెహతా యింకా యిచ్చా అన్నారు- గత 50 సంవత్సరాలతో మానవ వ్యవస్థలో సంభవించిన మార్పులను సమీక్షిస్తూ, యీ విషయంలో ప్రపంచంలో రెండు ప్రధానమైన సంఘటనలు— ఒకటి 1917 లో జరిగిన రష్యన్ విప్లవం, రెండు భారత్‌కు 1947 లో స్వాతంత్ర్యం సిద్ధించటం— జరిగాయి

ఈ దశలో జరిగిన సాంఘిక పరిణామం ఏమిటంటే పెట్టుబడిదారీ దేశాలలో క్రమక్రమంగాను, సోషలిస్టు, నూతన స్వాతంత్ర్య రాజ్యాలలో ఒక్కపెట్టున ఆర్థిక వ్యవస్థపై సాంఘిక యాజమాన్యం నెలకొనడం

రెండు ప్రపంచ యుద్ధాలను, నాజీజం అవతరణ, పతనం వంటి విషయాలను వదలిపెట్టమాస్తే, గత అర్ధ శతాబ్దిలో జరిగిన ఆర్థిక ప్రగతిని పరిశీలిస్తే భారీ శ్రామికంగా అభివృద్ధి అయిన దేశాలలో కూడా— ప్రైవేట్ రంగంతో కానీయండి, అది లేకుండా కానీయండి— ఆర్థిక ప్రణాళికలు అమలు జరపటం గమనార్హం

ప్రపంచం మొత్తంగా చూస్తే ఒక వైపున ప్రభుత్వరంగం పరిశ్రమల ఆధారంతోను, రెండోవైపున ప్రైవేట్ రంగం ఆధారంతోను ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలు ఏర్పడినప్పటికీ(డా రెడ్డి స్నాతకోత్సవం డాక్టర్ పి సర్వపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యక్షులుగా వ్యవహరించారు) తమ అమూల్య సలహా పూర్వకమైన సలహాలు లభించగలవని ఆశిస్తున్నాను అని డాక్టర్ రెడ్డి అన్నప్పుడు మాత్రం గవర్నరు కేరు పట్టి అది 'స్నాతకోత్సవములో భాగము కాదు అని అన్నారు

ఈ సంవత్సరం ముఖ్యంగా అక్టోబరు 26 నుండి జరిగిన ఉద్రేకపూరితమైన సంఘటనలు దుష్టశక్తులు మూలం నిదేశిక పనిచేయకుండా పోలీసు చర్యకు తోడ్పడుటకే చట్టబద్ధమైన విధిని నిర్వహించక తప్పదు అని డాక్టరు రెడ్డి అన్నారు

నిరాధిక కాలంలో విశ్వవిద్యాలయం సాధించిన ప్రగతిని ఉపాధ్యక్షులు సమీక్షించారు.

ఆయన ఇలా అన్నారు "ఇరవై సైన్సులు, ఇంజినీరింగ్ టెక్నాలజీ, సోషల్ సైన్సులు, లాకు సంబంధించిన లా, బి.ఎడ్ అనే రెండు ఫర్వర్డ్ విశ్వవిద్యాలయాల సహకారం తీసుకోవాలని విశ్వవిద్యాలయం తలపెడుతున్నది ఈ సంవత్సరం కొనసాగుతూ ఎం.ఎస్సి తరగతి ప్రారంభించుమందిని వైద్యరంగంలో ఫిజియాలజీ, రేడియాలజీలో యం డి తరగతి క్లాసులు, హ్యుమానిటీస్, సుభషంకుమారులో పోస్టు గ్రాడ్యుయేట్ క్లాసులు ప్రారంభించుడమవి"

"విశ్వవిద్యాలయం లక్ష్యాలు క్లిష్టతరమవుతున్నది గత సంవత్సరం విశ్వవిద్యాలయానికి రాష్ట్ర ప్రభుత్వము వారు ఇస్తున్న రు 39 లక్షలను ఈ సంవత్సరం ఇంకా ఇవ్వలేదు"

విశ్వవిద్యాలయం స్వాతంత్ర్యమును నిలబెట్టాలని డాక్టరు రెడ్డి గట్టిగా వాదించారు

కాంగ్రెస్‌నుండి శ్రీ కృష్ణమీనన్ రాజీనామాపై అభిప్రాయం అడుగగా "ఈ విషయంలో తమకేమి అభిప్రాయాలు లేవని" శ్రీ మెహతా చెప్పారు

శ్రీ అశోక్ మెహతా ఇంకా ఇల్లా చెప్పారు "వివిధ స్థలాలు, ప్రతిపక్షాలు ప్రభుత్వం నుండి ఉన్నవి తక్షణం ఈ విషయమై అడిగినిర్ణయానికి రావడం సాధ్యంకాదు. ఇకముందు ఉక్కు, కర్మాగారాలను దేశంలోని వైవిధ్యాలను, సమానాలతో నిర్మాణం చేయాలని కూడా భారత ప్రభుత్వమువారు నిర్ణయించారు ఇటువంటి ఉత్పత్తి ప్రదేశాలు అడవులలో కొంత ఆస్థం అయినా ఉత్పత్తి లోటా చాలా లాభదాయకంగా వుంటుంది బొకారో ఉక్కుకర్మాగారం పూర్తి అయిన తరవాత ఉక్కు విషయంలో భారతదేశం స్వయంసమృద్ధిగా వస్తుంది ప్రణాళికసంఘం నిర్ణయించింది"

ఆంధ్ర కోర్కె ఈ సరళములో ఎలా జరుగుతుందని అనగా, "ఇతర రాష్ట్రాలకు వలెనే ఇవ్వడుతుంది" అని శ్రీ మెహతా సమాధానం ఇచ్చారు విశాఖపట్నంలో అదనపు ఉక్కు కర్మాగారము స్థాపనకు సంబంధించి పరిశ్రమల సంఘాల ప్రతినిధుల ఇతర భోగట్టా ప్రణాళికాసంఘంవారివద్ద వుందనీ సమయం వచ్చినప్పుడు నిర్ణయం జరుగగలదని ఆయన అన్నారు

వియత్నాం యుద్ధం విషాదగాథ

న్యూయార్క్, డిసెంబర్ 23 1961 నుంచి వియత్నామ్‌లో అమెరికా విమాన దాడుల వల్లనూ 250 వేలపై చిలుకు బాలలు స్మృతిలోనైనట్లు న్యూయార్క్‌లోని ఒక క్రయిస్తవ సంస్థ అధిపతి వెల్డ్రిచారు ఈయన పేరు విలియమ్ పెనర్ 'రాంపార్ట్స్' అనే మాసపత్రికలో ఈయన వియత్నాం యుద్ధంలో చాలా బాలలపై జరిగిన మాతుకాలను వర్ణిస్తూ ఒక వ్యాసం ప్రచురించారు దీనితో పాటుగా రకరకాలుగా అంగవైకల్యం దేహాన్ని పొందిన బాలల ఫోటోలను ప్రచురించారు ఇటువంటి బాలల సంఖ్య 750 వేలకు మించి వుంటుందని ఆయన పేర్కొన్నారు 10 వేలమంది బాలలు ఎట్టి వసతులూ లేని శరణాలయంలో వున్నారనీ ఇంకా వేలాది బాలలు వీధులలో భిక్షమెత్తుకుంటున్నారనీకూడా ఈ వ్యాసంలో వుంది

టోన్‌కిన్ సింధు శాఖలో వున్న అమెరికన్ నౌకల మీదికి విన్న వియత్నామ్‌నుంచి రెండు విమానాలు వస్తూండటం కనిపించిందనీ, వెంటనే అమెరికకన్ విమానాలు రెండు వెళ్లి వాటిని ఎదుర్కొన్నవనీ, పిమ్మట ఆ వస్తున్న విమానాలు కనిపించలేదనీ, కూలిపోయినవేమో తెలియలేదనీ సైగాన్‌లోని అమెరికన్ అధికారులు ప్రకటించారు

నిస్సైనికమండలం సమీపంలో ఉ వియత్నామ్ ప్రాంతంలో కనిపించిన సైనికులపై అమెరికన్ విమానాలు టన్నులకొలదీ బాంబులను వేశాయట

క్రిస్మస్ పోరువిరమణ అనంతరం వెంటనే యుద్ధ చర్యలు మామూలుగా సాగించ వలసిందని వియత్నామ్‌లోని అమెరికా సేనలకు ఇతర దేశాల సేనలకూ ఉత్తరువులివ్వబడినట్లు ఒక అభిజ్ఞవర్గంనుంచి తెలిసింది

'మరోఫార్సు': చైనా విమర్శ

వియత్నామ్‌లో యుద్ధవిరమణకు తోడ్పడవలసిందని అమెరికా సమితి ప్రధాన కార్యదర్శి థాంట్‌ను కోరటం మరొక ఫార్సు అని చైనా విమర్శించింది

అమెరికా ఆడుతున్న ఈ 'శాంతి ప్రహసనం' లో సోవియట్‌యూనియన్ ఉథాంట్ పోస్‌పోల్ అంతా పేల్కొంటున్నారని అమెరికా సరుకులను విక్రయించటమే వారి పనిగా వున్నదనీ, 'పీపుల్స్‌డెయిలీ' పత్రిక సంపాదకీయంలో పేర్కొన్నది

పర్యవేక్షక సంఘానికి సాక్ష్యాధారాల సమర్పణ

అమెరికన్ విమానాలు ఈనెల 13—న హనోయ్‌లో జనులు నివసించే ప్రాంతంపై దాడులు చేసి ట్లు నిరూపించే సాక్ష్యాధారాలను ఉత్తర వియత్నాం అంతర్జాతీయ పర్యవేక్షక సంఘానికి సమర్పించింది

చైనా, రుమేనియా రాయబారి కార్యాలయాల ఆవరణల్లో పడిన రాకెట్ ముక్కల ఫోటోలు వీటిలో ముఖ్యమైనవి ఈ ముక్కలపై సీరియల్ నంబర్లు కూడా వున్నాయి

కేవలం సైనిక లక్ష్యాలపైనే దాడులు జరిపినట్లు అమెరికా చేస్తున్న ప్రచారం అబద్ధమని ఈ ఫోటోలు బుజువు చేస్తున్నవని ఉ వియత్నామ్ పేర్కొన్నది

దాడులకు జరిగిన స్థలాలు: పర్యవేక్షక సంఘం తనిఖీ

హనోయ్‌లో అమెరికన్ దాడులకు గురి అయిన స్థలాలను అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం 17వ తేదీన తనిఖీ చేసిందనీ, జనం నివసించే ప్రాంతాలపై ఈ దాడులు జరిగిన వనేది కాదనరాని సత్యమనీ ఉ. వియత్నామ్ నిన్ననాక ప్రకటనచేసింది కావాలని ఇటు ఇటువంటి దారుణాలకు దిగుతున్న అమెరికా శాంతిని గురించి మాట్లాడటం శుద్ధ మోసమని విదేశాంగశాఖచేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

హనోయ్‌పై దాడుల సందర్భంలో కొన్ని బాంబులు ప్రమాదవశాత్తు జనులు నివసించే ప్రాంతాలలో పడివుండవచ్చునని, అస్తి ప్రాణ నష్టాలు ఏవైనా కలిగివుంటే అందుకు విచారిస్తున్నామని అమెరికా విదేశాంగ శాఖ నిన్న నొక్కప్రకటన చేసింది.

ఈ దాడులలో బాంబులు వగైరా అన్నీ సైనికలక్ష్యాలపైనే వేయబడినట్లు అమెరికా అధికారులు ఇంతవరకూ ప్రకటిస్తూవచ్చారు

శుక్ర ప్రియం

వియత్నాంలో శాంతికి సహాయపడవలసిందని అమెరికా ఉథాంట్‌ను కోరటం ఉత్త శుష్కప్రియమనీ, ఆ దేశం అడపాదడపా చేస్తున్న ప్రకటనలకు ఇది భిన్నమైనదేమీ కాదని సోవియట్ పత్రిక 'ప్రావ్దా' విమర్శించింది

అమెరికా కొత్త ప్రతిపాదనపై సోవియట్ పత్రిక అభిప్రాయం వెలిబుచ్చటం ఇదేమొదలు

అధ్యక్ష పదవికి నిలబడనని కై ప్రకటన

ద వియత్నామ్ కొత్త రాజ్యాంగం అమలులోకి వచ్చినతర్వాత అధ్యక్ష పదవికి నిలబడే వుద్దేశం తమకు లేదని ప్రధాని గుయెన్ నో కై నిన్న ప్రకటించారు ఈ తమనిర్ణయం చాలామందికి సంతోషం కలిగించగలదని కూడా ఆయన అన్నారు

ఆస్ట్రేలియానుంచి మరో 1800 సైనికులు

ద వియత్నామ్‌కు కొత్త సంవత్సరం ఆరంభంలో మరో 1800 సందలమంది సైనికులను పంపుతామని ఆస్ట్రేలియా ప్రధాని నిన్న ప్రకటించారు 8బాంబర్ విమానాలను ఒక డిస్ట్రాయర్ నౌకను కూడా పంపుతామన్నారు

పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరపాలి

శ్రీ తెన్నేటి విశ్వనాథం పునరుద్ఘాటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 23 రాష్ట్రంలో పోలీసులు ఇటీవల జరిపిన కాల్పులపై హైకోర్టు న్యాయమూర్తితో న్యాయ విచారణ జరిపించడానికి ప్రభుత్వం ఉత్తర్వు చేయాలని ఉక్కు కర్మాగారానికి సంబంధించిన అఖిల పక్ష కార్యావరణ సంఘం అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు పునరుద్ఘాటించారు.

పోలీసులు కాల్పులు జరిపిన అన్నిప్రాంతాలలోను పర్యటించి బుధవారం శ్రీతెన్నేటి ఇక్కడకు వచ్చారు 1352మైళ్ళదూరం ఆయన పర్యటించారు ప్రతిచోట స్థానిక బార్ అసోషియేషన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో అనధికార విచారణ సంఘాలు ఏర్పాటు అయినాయని పత్రికా లేఖరులకు నేటి ఉదయం ఆయన చెప్పారు.

అనధికార సంఘాలు తమ నివేదికలను ఆంధ్రప్రదేశ్ మాజీ అడ్వకేట్ జనరల్ శ్రీ డి వి నరసిరాజు అధ్యక్షతన హైకోర్టు న్యాయవాదుల సంఘానికి సమర్పిస్తాయి వీటి అన్నిటితోను ప్రచురణకు ఒక సమగ్రమైన నివేదికను తయారు చేస్తారు.

జ త్యాల్ వరంగల్, గుంటూరు, విజయవాడ, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం, నరసరావుపేట, కర్నూలు పోలీసు కాల్పులు జరిగిన అన్ని చోట్ల 32 మంది మరణించారని ఆయన చెప్పారు

ఆ ప్రాంతాలను తాను స్థానిక బార్—అసోసియేషన్ అధ్యక్షులు వెంటరాగా సందర్శించినన్నారు. అనధికారసంఘాలకు న్యాయవాదుల సంఘాలలోని సభ్యులను ఎన్నికచేసి నామినేట్ చేయవలసిందిగా ఆయన న్యాయవాదుల సంఘాధ్యక్షులను కోరారు.

ఆ ప్రాంతాలలో తాను పర్యటించిన సందర్భంలో పోలీసులు అనుచితంగా ప్రవర్తించారని, కాల్పులు అనవసరంగాను, విచక్షణారహితంగానూ జరిగాయని తాను అభిప్రాయపడినట్లు శ్రీ విశ్వనాథం చెప్పారు ఇటీవలి ఉక్కు కర్మాగారం ఆందోళనలో న్యాయవాదుల సంఘాలు ఏవైపూ మొగ్గలేదని తాను భావిస్తున్నానని వారు న్యాయసంబంధమైన మన ప్రవృత్తి గలవారు గనుక వారు సరిసరియైన నిర్ణయాలకు రావచ్చునని శ్రీ విశ్వనాథం చెప్పారు అందువల్ల పోలీసులు కాల్పులు జరిపిన ప్రాంతాలను ఆయాప్రాంతాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులతో కలసి తాను సందర్శించానన్నారు న్యాయవిచారణ జరుపవలసిన అవసరం కలదని న్యాయవాదులు భావిస్తున్నారు

ప్రజలు కని విని ఎరుగని విధంగా రాళ్లు రువ్వారన్నది పోలీసులు తమను తాము రక్షించుకోవడానికి చెప్పుతున్న వాదన అందువల్ల రాతికి తుపాకిగుండు అన్నది వారి సిద్ధాంతం అని ఆయన అన్నారు

ఏ ప్రదేశంలో కూడా పోలీసుల కాల్పులు న్యాయసమ్మతంగా లేవు. ప్రభుత్వం నా అభిప్రాయం తీసుకోవాలని నేను చెప్పడంలేదు విషయాలను తెలుసుకోవడానికి వారి నిదర్శనపు జరుపనీయండి అని ఆయన అన్నారు

తాను పోలీసులనుగాని, ప్రభుత్వాన్నిగాని నిందించడం భేదన్నారు శాంతిభద్రతలను పరిరక్షించడానికి వారు వారి విధిని నిర్వర్తించారు చట్టం పరిమితులలో వారు వారి విధిని నిర్వర్తించారా అన్నది ప్రశ్న అని ఆయన అన్నారు.

ఎక్కడయితే అఖిలపక్ష కార్యావరణ సంఘాలు ఉన్నాయో అక్కడ ఉక్కుకర్మాగారం ఆందోళన సందర్భంలో పరిస్థితి అదుపులో ఉంది కాల్పులు జరగలేదు విజయవాడ, గుంటూరు వంటి ప్రాంతాలలో సంఘాలు ఏర్పడక పరిస్థితి చేయిదాటిపోయింది దుర్భరదృష్టకరమైన సంఘటనలు సంభవించాయి

పర్యటనలో తనకు తెలిసిన అంశాలను వివరిస్తూ, గుంటూరులో మునిసిపల్ కార్యాలయం అయిదు గంటలు తగులబడిం దన్నారు గుంటూరు పురపాలక సంఘానికిచెందిన ఉన్నతాధికారి ఒకరు కొద్దిగజాల దూరంలోవున్న పోలీసువారిని అన్నులను రక్షించడానికి రావలసిందిగా కోరారు అయితే అది విఫలమైన కోరిక అని అన్నారు సహాయంచేసే విషయమై పోలీసులు ఆలోచించలేదు కొద్ది గంటల తరువాత ప్రజల సమూహాలు అలా వెదుతుండగా నిర్హేతుకంగా కాల్పులు జరిగాయి. నేరస్తులను అరెస్టు చేయడానికి పోలీసులు శ్రద్ధ తీసుకోలేదు.

వరంగల్ సంఘటనల విషయం ప్రస్తావిస్తూ, పోలీసులు కాల్పులు జరిపిన సమయం, పరిస్థితులు కేవలం విచక్షణారహితమని విదితమవుతున్న దన్నారు హాస్టలుకు దూరంగా ఎక్కడో రైలుమార్గంపై కొందరి చేత ఫిష్‌ప్లేటులు తొలగించబడినా యున్నప్పుడు హాస్టలుపై కాల్పులు జరపడం జరిగిందన్నారు హాస్టలుపై తుపాకిగుళ్ల గుర్తులు, రక్తపు మరకలు ఉన్నాయి.

కాకినాడలో పోలీసులు హాస్టలులో విద్యార్థుల గదులలో ప్రవేశించి ప్రజలవారిని బాదారన్నారు పోలీసుల అత్యాచారాల నుంచి విద్యార్థులను రక్షించడానికి ప్రిన్సిపాల్ జోక్యం కలుగజేసుకోడానికి యత్నించగా ఆయనను కొట్టడానికి కూడా వారు యత్నించారు ఆయనకు కూడా కొద్ది గాయాలు తగిలాయి

విజయవాడలో గుంపుచే దాడి జరుపబడిందని పేర్కొంటున్న పోలీసు స్టేషను ఒక సందులో ఉండగా కాల్పులు ఏలూరు రోడ్డుపై జరిగాయి

ఎట్టి కాలవిలంబన లేకుండా ఈ దశలో నయినా న్యాయవిచారణ జరుపడానికి ప్రభుత్వం ఉత్తర్వు చేయడం వాంఛనీయమన్నారు వివిధ పార్టీలు వివిధములయిన వాదాలను ప్రతిపాదిస్తున్నందున యదార్థ స్వరూపం తెలుసుకోవడానికి అవసరమన్నారు

పోలీసులు తమ అధికారాలుమించి ప్రవర్తించారా లేదా అన్నది తెలుసుకోవడానికి న్యాయవిచారణకు ఉత్తర్వు చేయడంద్వారా ముఖ్యమంత్రి తన కర్తవ్యాన్ని నెరవేర్చుకోవచ్చునన్నది తన సూచన అని శ్రీ విశ్వనాథం అన్నారు చాలా సందర్భాలలో సివిల్ అధికారుల నుంచి కాల్పులకు పోలీసులు ఉత్తర్వులు తీసుకోలేదని తనకు తెలిసిందని ఆయన అన్నారు

మొత్తం విషయంపై నిష్పాక్షికమైన విచారణ హైకోర్టు న్యాయమూర్తి ద్వారా జరపాలన్న తన అభిప్రాయానికి పైన పేర్కొన్న అంశాలు బలం చేకూర్చినా యన్నారు

కొన్ని సంవత్సరాలక్రితం చీరాలలో పోలీసులు కాల్పులు జరిపిన సంఘటనను హైకోర్టు న్యాయమూర్తితో న్యాయవిచారణకు శ్రీ రాజగోపాలాచారి ఉత్తర్వువేసిన అంశాన్ని ఆయన ఉదాహరించారు. కాశ్మీర్‌లో కూడా ఇటీవల ఉదాహరణ కలదన్నారు

పోలీసుకాల్పులు జరిగిన సీలేరుకు ఆఖీ చేయడానికి త్వరలో శ్రీ తెన్నేటివెడుతున్నారు

కచ్ ట్రిబ్యునల్ సమావేశం వాయిదా

జెనీవా, డిసెంబర్ 22 కచ్‌బాడవవిషయమై భారత—పాకిస్తాన్‌ల మధ్యవిర్పడిన వివాదాన్ని విచారిస్తున్న ట్రిబ్యునల్ సమావేశం జనవరి9వరకు వాయిదాపడింది.

ఈ ట్రిబ్యునల్ ముందు భారత్‌తన వాదాన్నియిదివరకే వినిపించి వున్నది ట్రిబ్యునల్ జనవరిలో తిరిగి సమావేశం అయినప్పుడు పాకిస్తాన్ తన వాదాన్ని ప్రతిపాదిస్తుంది.

ఛాన్సలర్ కువ్యతిరేకంగా విద్యార్థుల నినాదాలు

స్నాతకోత్సవంలో డాక్టర్ డి. ఎస్. రెడ్డి విసుర్లు

హైదరాబాదు, డిసెంబరు 23 ఉస్మానియా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవము ప్రారంభంలను అంతగా విద్యార్థులలో కొందరు 'చాన్సలర్ గోబ్యాక్" అని నినాదాలు చేశారు

నేడు ఇక్కడ జరిగిన పట్టభద్రుల విశ్వవిద్యాలయం చాన్సలర్, గవర్నరు శ్రీ పట్టం తాణుపిళ్లై ఆధ్యక్షతన సమావేశ పతకమునను, బహుమతులను పంచిపెట్టారు.

వార్షిక నివేదిక సమర్పిస్తూ ఉపాధ్యక్షుడు డాక్టర్ డి ఎస్ రెడ్డి స్నాతకోత్సవ వేదికను ఉపయోగించుకొని చాన్సలర్‌కు వ్యతిరేకముగా కొన్ని అభిప్రాయాలను వెలిబుచ్చారు డాక్టర్ రెడ్డి మాట్లాడుతున్నంతలోపు చాన్సలర్ హుందాగా వినడంగా వున్నారు ఏకపక్ష చర్య గతిలోనుగా మధ్యలో కొద్ది అవాంతరము ఏర్పడినప్పటికీ(డా రెడ్డి స్నాతకోత్సవ డాక్టర్ పి సర్వపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యక్షులుగా వ్యవహరించారు) తమ అమూల్య సలహా పూర్వకమైన సలహాలు లభించగలవని ఆశిస్తున్నాను అని డాక్టర్ రెడ్డి అన్నప్పుడు మాత్రం గవర్నరు కేరు పట్టి అది 'స్నాతకోత్సవములో భాగము కాదు అని అన్నారు

ఈ సంవత్సరం ముఖ్యంగా అక్టోబరు 26 నుండి జరిగిన ఉద్రేకపూరితమైన సంఘటనలు దుష్టశక్తులు మూలం నిదేశిక పనిచేయకుండా పోలీసు చర్యకు తోడ్పడుటకే చట్టబద్ధమైన విధిని నిర్వహించక తప్పదు అని డాక్టరు రెడ్డి అన్నారు

నిరాధిక కాలంలో విశ్వవిద్యాలయం సాధించిన ప్రగతిని ఉపాధ్యక్షులు సమీక్షించారు.

ఆయన ఇలా అన్నారు "ఇరవై సైన్సులు, ఇంజినీరింగ్ టెక్నాలజీ, సోషల్ సైన్సులు, లాకు సంబంధించిన లా, బి.ఎడ్ అనే రెండు ఫర్వర్డ్ విశ్వవిద్యాలయాల సహకారం తీసుకోవాలని విశ్వవిద్యాలయం తలపెడుతున్నది ఈ సంవత్సరం కొనసాగుతూ ఎం.ఎస్సి తరగతి ప్రారంభించుమందిని వైద్యరంగంలో ఫిజియాలజీ, రేడియాలజీలో యం డి తరగతి క్లాసులు, హ్యుమానిటీస్, సుభషంకుమారులో పోస్టు గ్రాడ్యుయేట్ క్లాసులు ప్రారంభించుమవి"

"విశ్వవిద్యాలయం లక్ష్యాలు క్లిష్టతరమవుతున్నది గత సంవత్సరం విశ్వవిద్యాలయానికి రాష్ట్ర ప్రభుత్వము వారు ఇస్తున్న రు 39 లక్షలను ఈ సంవత్సరం ఇంకా ఇవ్వలేదు"

విశ్వవిద్యాలయం స్వాతంత్ర్యమును నిలబెట్టాలని డాక్టరు రెడ్డి గట్టిగా వాదించారు

ఇతర దేశాలలోకంటే మనదేశంలో ప్రజాస్వామ్యం బాగా అమలు జరుగుతోంది

—కర్నూలులో సంజీవయ్య వివరణ

(స్వకీయ విలేకరి)

కర్నూలు, డిసెంబర్ 24 దేశంలోప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే తిరిగి కాంగ్రెసు పరిపాలనను గెలిపించాలని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ డి సంజీవయ్య ఉద్ఘాటించారు.

గత మంగళవారం అర్ధరాత్రి కర్నూలు నియోజకవర్గ కాంగ్రెస ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభిస్తూ, ఆయన ఇంకా అంటారు "స్వరాజ్యం వచ్చినప్పటి నుండి కాంగ్రెసుపార్టీ ప్రభుత్వము దేశంలో జరిపింది ఈ ప్రణాళికల ద్వారా అన్నిరంగాలలో లబ్ధిని సాధిస్తున్నది పండితనెహ్రూ నాయకత్వాన ప్రపంచంలో మన దేశం గొప్ప స్థానం సంపాదించింది ఇతర దేశాలతో పోలిస్తే మన దేశంలో ప్రజాస్వామ్యం సక్రమంగా అమలు జరుగుతున్నది

కర్నూలు జిల్లాలో కాంగ్రెసు అభ్యర్థులందరిని గెలిపించే బాధ్యత మీపైవుంది"

కాంగ్రెసు అభ్యర్థులు శ్రీయుతులు పెండేకంటి వెంకటసుబ్బయ్య, కె ఇ హనుమంతప్ప, ఎం శేషన్న తదితరులు ఉపన్యసించారు అంతకుముందు మంత్రి శ్రీ సంజీవయ్య హైదరాబాద్‌నుండి కర్నూలుకు రాగానే వారికి వివిధసంఘాల ప్రతినిధులు స్వాగతమిచ్చారు



కేంద్రమంత్రి శ్రీ సంజీవయ్య ఈనెల 21 వ తేదిన గుంతకల్లులో ప్రసంగించినప్పటి ఫోటో.

ఎక్కడ రంగు కావలెనో అక్కడ

LPE Aligarh A 348 TL

మెడికల్ రిజిస్ట్రేషన్

హోమియోపతిక్ డాక్టర్లుగా రిజిస్ట్రేషన్ కై హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి, Board of Homeopathic Practitioners' Punjab, Fazilka (Punjab)

పుస్తకములు

5 పుస్తకముల పెట్టె రు. 5-50. (1) కాక్కోకర్మాల (2) సూర్యాగ్ని (3) మంచన పద్ధతులు (4) 84 ఆసనాలు (5) రవాన్ని ఫోటో ఆల్బం ఒక్కొక్క పుస్తకం రు 2/- పోస్టేజి, పాకింగ్ ఖర్చు ఇంగ్లీషులో వ్రాయండి SULEKHA TRADERS (AFD 7) Leat No 13 Aligarh.



రాష్ట్ర వార్తలు

నూతన ప్రజాస్వామ్య యుగం స్థాపించాలి

జనసంఘ నాయకులు శ్రీ జగన్నాథరావుజోషిశపథం

విజయవాడ, డిసెంబరు 20 "గత 19 సంవత్సరాల స్వతంత్ర భారతంలో మూడు సార్లు ఎన్నికలు, ముగ్గురు ప్రధాన మంత్రులు, మూడు పంచవర్ష ప్రణాళికలు ముగిశాయి కాని ప్రజల పరిస్థితి రోజురోజుకు మరింతదిగజారిపోయింది ప్రజలలో అసంతృప్తి పెరిగింది. ఈ విషయాన్ని కాంగ్రెసు నాయకులు, ఇందిరాగాంధి, ఎస్ కె పాటిల్, సంజీవరెడ్డిగారు చెపుతూనే వున్నారు" అని యీ రోజుయంత్రం యిక్కడ జనసంఘ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తూ, అఖిల భారత జనసంఘ నాయకులు శ్రీ జగన్నాథరావు జోషి ప్రకటించారు

శ్రీ జోషి ఇంగ్లీషుభాషలో చేసిన ప్రసంగాన్ని శ్రీ కె ఎల్ నరసింహారావు తెలుగులో తర్జుమా చేశారు

పట్టణ జనసంఘ అధ్యక్షులు శ్రీ శిష్ట్ల భరతశాస్త్రి అధ్యక్షత వహించారు పశ్చిమ విజయవాడ నియోజకవర్గ జనసంఘ అభ్యర్థి శ్రీ బాయన అప్పారావు ప్రసంగిస్తూ, "మేము అధికారానికి వస్తే దేశంలో పరిపాలన సాగించగల పార్టీ ప్రత్యేకంగా భారతదేశంలో లేదు మేములేకపోతే ప్రజాస్వామ్యమే అని ప్రజలను నమ్మించేస్తున్నారు. దానికి చైతన్యంకల ప్రజానీకం సమాధానం చెప్పాలి గాంధిజీ "మా కొద్దు, మీ తెల్లదొరతనము" అన్నట్లుగానే ఇపుడు ప్రజలు "మా కొద్దు యీ తెల్లటోపీ పాలన" అని చెప్పి కాంగ్రెసును గద్దెనుండి దింపాలి" అని ఉద్బోధించారు

ప్రదేశ్ జనసంఘ కార్యదర్శి శ్రీ వి ఎల్ పి వి వెంకట్రామయ్య ప్రసంగిస్తూ, నేరం చేసిన కైదులకన్న అనుభవిస్తున్న కైదీకే సుఖమైన భోజనం వుందికాని, నిజాయితీతో బ్రతుకుతున్న ప్రజలకు కాంగ్రెసు పాలనలో బ్రతుకు తెరువులేదు అన్నారు

శ్రీ జోషి తమ ప్రసంగంలో కాంగ్రెసును తొలగించి ఎవరికి అధికారం ఇవ్వవచ్చాలి అనే విషయంలో ప్రజలు బాగా ఆలోచించుకోవాలి. కేరళలో ఆ విషయంలో అన్యాయంచేసి కాంగ్రెసును దింపి, కమ్యూనిస్టులకు అధికారం యిచ్చారు ఇప్పుడు కమ్యూనిస్టులు వారిలో వారు గుద్దులాడుకుంటున్నారు. ఉభయ కమ్యూనిస్టు నాయకులు ఒకర్నొకరు నిందించుకుంటున్నారు తప్ప, సామాన్య ప్రజల విషయం పట్టించుకోటం లేదు

పాకిస్తాన్, చైనాలు దేశంలో భాగాలు ఆక్రమించుకుంటే, భారత ప్రభుత్వం ఏమీ చేయలేకపోయింది అని ఆరోపించారు

ఈ నాల్గవ ఎన్నికలలో ప్రజల దేశంలో నూతనశక్తిని స్థాపించి, నూతన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని నెలకొల్పాలని ఉద్బోధించారు.

ఎన్నికల కార్యాలయ ప్రారంభోత్సవం

అంతకుముందు కొత్తపేట శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ చౌకులో యీ రోజు యంత్రం జనసంఘ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభం చేస్తూ, ఆంధ్రప్రదేశ్ జనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వి ఎల్ ఎన్. వెంకట్రామయ్య భారతీయులు అతి పవిత్రంగా భావించే, దేవాలయము, స్త్రీ, గోమాతల విషయంలో కాంగ్రెసు ప్రభుత్వం అగౌరవం ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. హిందూ సంతాన్ని సంరక్షించలేకపోవటము, మతాంతరీకరణను అరికట్టలేకపోవటం, పారిశ్రమలనిగోవుని వధించడానికి అనుమతించటం, స్త్రీని మాతృస్థానంనుండి దిగజార్చి కేవలం బహిశ్చభావంతోనే వ్యవహరించటం, భారతీయతపట్ల హేయభావం ప్రదర్శించటమే అన్నారు హిందూకోడ్‌బిల్లు, హిందూ వివాహశాసనం, డైవోర్సుబిల్లు మొదలగునవి యిందుకు నిదర్శనాలు అన్నారు

ఎన్నికల ప్రచారం

ఈ సందర్భంలో జరిగిన మహిళా సమావేశంలో జనసంఘ మహిళా కార్యకర్తల సమావేశానికి హాజరైన స్త్రీలక కుంకుమబొట్టు పెట్టి జనసంఘ అభ్యర్థికి వోట్లు యివ్వవలసిందిగా అర్థించారు ఈ సమావేశానికి శ్రీమతి మద్దుల సత్యవతి అధ్యక్షత వహించారు శ్రీమతి పెట్టి పుణ్యవతి స్వాగతం పలికారు.

శ్రీమతి జాపూడి హైమవతి (గుంటూరు) ప్రసంగిస్తూ, మనం 'వందేమాతరం' అని భారతమాతకు చేసే వందనం యిప్పుడు నిరర్థకమైందని, చలాలి, చేతులు, పాదాలులేని భారతదేశపు మొండెమే మనకు కాంగ్రెసు పరిపాలనలో మిగిలిందన్నారు సమగ్ర భారత మాతను మనం అఖండభారతరూపంలోనే మాడగలమని, అటువంటి అఖండ భారతాన్ని సాధించటమే భారతీయ జనసంఘం ధ్యేయమన్నారు

కాంగ్రెసు పాలనలో అవారతీయమైన సంస్కృతి పెంపొందుతున్నదని, 'సర్వేజనా సుఖినోభవన్తు' అనే రామరాజ్య లక్ష్యాన్ని కోల్పోయింది అని విశదం చేశారు మహిళా విభాగ్ కార్యదర్శిని శ్రీమతి లోను చిట్టెమ్మ వందన సమర్పణ చేశారు

పొద్దుటూరు

పొద్దుటూరు, డిశంబర్ 20 స్థానిక శ్రీ అగస్త్యేశ్వర ఆలయంలో జరిగిన మహాసభకు జగద్గురు శ్రీ కంచి కామకోటిస్వామి అధ్యక్షత వహించారు శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యుల సంస్కృతంలో స్వాగతపత్రం సమర్పించారు సిమ్మట డా ఎం వి ఎస్ శర్మగారి "శ్రీ వేంకటేశ్వర కర్మామృతం" ఆవిష్కరించబడినది శ్రీ పుట్టపర్తివారు రచించిన శ్రీ అగస్త్యేశ్వర సుప్రభాతం గాంధారాలు తర్వాత తిరుపతి వేంకటేశ్వర ప్రాచ్య కళాశాల విద్యార్థి చిరంజీవి నరాల రామారెడ్డి (17 సం బాలుడు) అష్టావధానం చేశారు

పృచ్ఛకులుగా శ్రీ పి వెంకటరెడ్డి, శ్రీవంకంసుబ్బన్న, శ్రీ జి వీరభద్రారెడ్డి, శ్రీ జి సంజీవరాయుడు, శ్రీ డా యం వి యస్ శరణి, శ్రీ బి యస్ నారాయణ, శ్రీ యస్ చంద్రశేఖర్, శ్రీ యస్ రాజన్న వ్యవహరించారు శ్రీ పద్దర్శినం సుబ్బరామశర్మ అవధానిని, పృచ్ఛకులను సభకు పరిచయం చేశారు

శ్రీ ఆనం రామకృష్ణారెడ్డి తెనాలి యు ధర్మకర్త), శ్రీ పుట్టపర్తి, శ్రీ శర్మ, అవధానిని ప్రభృతులకు దుశ్శాలువల సమర్పించి సత్కరించారు

తర్వాత శ్రీ జగద్గురువులవారు సాహిత్య సమ్మేళనంలో పాల్గొన్న కవి పండితులను అవధానిని లక్షీర్వదించారు సిమ్మట "శ్రీఉమా మహేశ్వరుల మాహాత్మ్యము" ను గూర్చి ఉపన్యసించారు

ఎమ్మిగనూరు చర్మ పరిశ్రమల కేంద్రం

మంత్రి శ్రీ సంజీవయ్యచే ప్రారంభోత్సవం

ఆదోని, డిసెంబర్ 23 ఎమ్మిగనూరులో చర్మ పరిశ్రమలకేంద్రమునకు మొన్న కేంద్ర మంత్రి శ్రీడి సంజీవయ్య ప్రారంభోత్సవం చేశారు

ఈసందర్భంగా ఎమ్మిగనూరు పంచాయితీ సమితి ఆధ్వర్యమునజరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ, లఘుపరిశ్రమల స్థాపనలో ప్రజల ప్రభుత్వమునకు చేయ తగినచ్చిన ప్రోత్సహించాలని శ్రీసంజీవయ్యలన్నారు పార్లమెంటు సభ్యులు శ్రీటేకూరు సుబ్రహ్మణ్యం సభకు అధ్యక్షత వహించారు శ్రీవానిసామన్న స్వాగతం చెప్పారు సమితి అధ్యక్షుడు శ్రీవీరశివన్న, మంత్రికి వినతిపత్రం సమర్పించారు ప్రజలకు గృహవసతి కల్పించడంలోను, మంచి నీటియుబ్బందిని తొలగించడంలోను ప్రభుత్వం సహకరించాలని శ్రీశివన్న కోరారు శ్రీ మరం సిద్ధయ్య వందన సమర్పణ చేశారు

ఆదోనిలో మంత్రి శ్రీసంజీవయ్యకు పురప్రముఖులు, అధికార అనధికారులు పూలమాలలు వేశారు వాల్మీకిసంఘ సభ్యులు శ్రీబి బడెన్న, బి మునెన్న, బి. నాగన్నమంత్రికి స్వాగతం ఇచ్చారు బి ఎన్ టి యు సి తరపున శ్రీయుతులు హనుమంతప్ప,పాపలయ్య గురుసిద్ధప్ప మొదలగువారు మంత్రిగారినిసన్మానించారు

శ్రీటి జి ఎల్ తిమ్మయ్య తేనేటివిందు నిచ్చారు మంత్రివెంట శాసనసభ్యులు శ్రీపి వో సత్యనారాయణరాజు, శ్రీకె బి నరసన్న వున్నారు (స్వ వి)

కవి, చరిత్రకారుడు త్యాగశీలి

శ్రీ గొర్రెపాటి వెంకట సుబ్బయ్యకు ప్రభుత్వ సన్మానం

విజయవాడ,డిసెంబరు 22 'కవి, విమర్శకుడు, చరిత్రకారుడు, త్యాగశీలి, స్వాతంత్ర్య సమరయోధుడు, అమృత హృదయుడు శ్రీ గొర్రెపాటి వెంకట సుబ్బయ్య అని యీ రోజు యిక్కడ ప్రభుత్వ పక్షాన శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యకు జరిగిన సన్మాన సభలో పలువురు ప్రముఖులు ప్రశంసించారు.

గాంధినగరం హిందూ హైస్కూలు భవనంలో జరిగిన యీ సన్మాన సభకు ఆంధ్రప్రదేశ్ శాసన మండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు

కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఆర్. చక్రధరరావు స్వాగతం పలికి, ప్రభుత్వం తరపున పండిత శాలువతో సత్కరించి బహూకరణ అందచేసి సన్మానించారు

శ్రీయుతులు తుమ్మల సీతారామమూర్తి చౌదరి, డా శంకర్ శ్రీ రామారావు, 'సాహితి' వత్రిక సంపాదకులు శ్రీ సామవేదం జానికిరామశర్మ మొదలగు సాహిత్య కర్తలు తమ శుభాకాంక్షల వందజేశారు

శ్రీ నార్ల వెంకటేశ్వరరావు శ్రీ గొర్రెపాటి రచించిన 'ఘంటసాల చరిత్ర' ద్వితీయ సంపుటాన్ని ఆవిష్కరించారు

శ్రీయుతులు గొర్రెపాటి వెంకటసుబ్బయ్య (కిసాన్ సమ్మేళన్), సంజీవదేవ్, దిగవల్లి వెంకటశివరావు, వి రామబ్రహ్మం, బి వి నరసింహారావు, దేవరకొండ చిన కృష్ణయ్య, వెలనాటి శ్రీమన్నారాయణ మొదలగువారు ప్రసంగించారు

ఈ సందర్భంలో శ్రీయుతులు మల్లెల శ్రీరామమూర్తి, లింగం వీరభద్రరావు, వెలనాటి శ్రీమన్నారాయణ ప్రభృతులు శ్రీ గొర్రెపాటి కవికి పుష్పమాలలు సమర్పించి పండిత శాలువలు, నూతన వస్త్రాలతో సన్మానించారు

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య తమ ప్రసంగంలో పెద్దల చరిత్ర రచనలో శ్రీ గొర్రెపాటి సిద్ధహస్తుడన్నారు

శ్రీ నార్ల వెంకటేశ్వరరావు తమ ప్రసంగంలో శ్రీ గొర్రెపాటి వెంకట సుబ్బయ్య రచించిన 'ఘంటసాల చరిత్ర' ఆంధ్ర చరిత్రే కాక భారత గ్రామీణ చరిత్ర అని కూడ చెప్పవచ్చు అన్నారు

ఏలూరులో పోలీస్ కాపలా

శాంతి రక్షణ చర్యలపై కలెక్టరు హామీ

ఏలూరు, డిశంబరు 22 జిల్లా కలెక్టరు శ్రీ కె సుబ్రహ్మణ్యం నిన్న విద్యార్థులు దాడి చేసిన కాలేజీలను సందర్శించి, అల్లర్లను అదుపుచేసి, శాంతిభద్రతలను ఎరి రక్షించటానికి తీసుకున్న చర్యలు గైకొంటామని ప్రజలకు హామీ ఇచ్చారు

పట్టణంలోని కీలక ప్రాంతాలలో కేంద్ర పోలీసు పికెట్లు ఏర్పాటైనాయి ప్రత్యేక నాయుడు పోలీసులు గస్తీ కాస్తున్నారు.

పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె రామకృష్ణచెట్టి, డిప్యూటీ సూపరింటెండెంట్, శ్రీ బి ఉమామహేశ్వరరావు స్వయంగాదర్యాప్తు నిర్వహిస్తున్నారు.

పట్టణంలో 144 వ సెక్షన్ అమలులో వున్నదని దానిని ఉల్లంఘించినవారిపై చర్యలు గైకొనబడుతుందని వారు చెప్పారు. (స్వ వి)

అహోబిళ పద్మశాలీయుల అన్నసత్రసంఘ కార్యవర్గము

కర్నూలు, డిసెంబరు 24 కర్నూలు జిల్లా అహోబిళ పద్మశాలీయుల అన్నసత్ర సంఘ సభ్యులు శ్రీ గాజుల చిన్నరామయ్య అధ్యక్షతన సమావేశమై క్రిందివారిని నూతన కార్యవర్గానికి ఎన్నుకున్నారు

అధ్యక్షుడు: శ్రీ గాజుల చిన్నరామయ్య, ఉపాధ్యక్షుడు శ్రీ యర్రం నాగయ్య, కార్యదర్శి, శ్రీ గాజుల పెద్ద మల్లయ్య, కోశాధికారి శ్రీ గాజుల బాలవీరయ్య,

సభ్యులు శ్రీయుతులు, యస్ కొండప్ప, బి వెంకటేశం, గడ్డం నాగయ్య, చెన్నావుల్లన్న, బి రామేశ్వరం, గాజుల నాగిసెట్టి, పెట్లా చిన్న వోబయ్య (స్వ. వి)

కాంగ్రెసువాదులు కలిసి మెలిసి పనిచేయాలి

గుంటూరు జిల్లాలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తూ శ్రీ రఘురామయ్య విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, డిసెంబర్ 22 గుంటూరు గ్రామీణ, పట్టణ శాసనసభా నియోజకవర్గాలలోను తాడికొండ, మంగళగిరి శాసనసభా నియోజకవర్గాలలోను ఈవేళ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం ప్రారంభం కావడంతో జిల్లాలో ఎన్నికల వాతావరణం ఏర్పడింది

గుంటూరు గ్రామీణ శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి నేటి ఉదయం ఇక్కడవల్లూరివారితోటలో గల ఆంజనేయస్వామివారి దేవాలయంలో పూజతో ప్రారంభోత్సవం జరిగింది

ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రస్తుత శాసనసభ్యులు, పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ చేబ్రోలు హనుమయ్య పోటీ చేస్తున్నారు అనేకమంది ప్రముఖులు నేటి ఉదయం పూజకు హాజరయినారు

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ మేడూరి నాగేశ్వరరావు, జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రొండా నారపరెడ్డి, శాసనమండలి సభ్యులు శ్రీ వెనిగళ్ల సత్యనారాయణ, షేక్ గాలిబ్ సాహెబ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జి వి. పున్నయ్యశాస్త్రిగార్లు ప్రసంగిస్తూ శ్రీ హనుమయ్య ఘన విజయాన్ని సాధించాలన్న ఆకాంక్షను వ్యక్తపరిచారు

శాసనసభ్యులు శ్రీ గణపా రామస్వామిరెడ్డి మునిసిపల్ కౌన్సిలర్లు శ్రీయుతులు అబ్బూరి వెంకటయ్య, కె వెంకటేశ్వరరెడ్డి, పి.వి. నారాయణస్వామి, మల్లాది వెంకయ్య పాల్గొనారు

గుంటూరు పట్టణ శాసనసభా నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎస్ అంకమ్మ నాయుడు నేడు ఎన్నికలప్రచారాన్ని ప్రారంభించారు వారి నివాసంలో జరిగిన ఎన్నికల ప్రచారం సభకు కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ప్రారంభోత్సవం చేశారు

అనంతరం శ్రీయుతులు రఘురామయ్య, అంకమ్మనాయుడు, చేబ్రోలు హనుమయ్య ప్రభృతులు లాంచనంగా వీధులలో ఎన్నికల ప్రచారం జరిపారు.

తాడికొండలో శ్రీ గడ్డె వెంకటరత్తయ్య కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు తాడికొండ శాసనసభా నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి గుంటూరు పురపాలకసంఘాధ్యక్షుడు శ్రీ చేబ్రోలు హనుమయ్య ప్రారంభోత్సవం చేశారు

సభకు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ మేడూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

కేంద్ర ప్రభుత్వ సరఫరా శాఖామంత్రి శ్రీ కొత్త రఘురామయ్య మాట్లాడుతూ కాంగ్రెస్‌వాదులు విభేదాలను విస్మరించి సంఘ విజయానికి కృషిచేయాలని ఉద్బోధించారు

పార్టీలో విభేదాలను గుర్తించ్రదంగా ఆయన అభివర్ణించారు

దేశాన్ని ఏకత్రాటిపై నడపగలమనే సామర్థ్యాన్ని శ్రీమతి ఇందిరాగాంధీగారుజవుచేశారని అన్నారు యావత్‌దేశంలోకాంగ్రెస్ విజయాన్ని సాధించితీరుతుందని విశ్వాసంతో తనకు ఎట్టి సందేహంలేదని ఆయన చెప్పారు

నాయకులలో లోపాలువుంటే సర్దుబాటు చేసుకొనవలసిందిగా కార్యకర్తలు చెప్పాలని లేదా వారే సర్దుబాటు చేయాలని ఆయన సూచించారు

నిడుముక్కల మండలకాంగ్రెస్ అధ్యక్షుడు, శ్రీ నూకనరపు మల్లేశ్వరరావు స్వాగతం చెప్పారు. వందన సమర్పణ చేశారు దొండపాడు గ్రామములో 1949 లో కమ్యూనిస్టులచే హత్య చేయబడిన వీరుల సంస్మరణార్థం రెండు నిముషాలు మవునం పాటించారు.

శ్రీ తులాబందుల నాగేశ్వరరావు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న మంగళగిరి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారానికి శ్రీ కొత్త రఘురామయ్య ప్రారంభోత్సవం చేశారు ఈ నాలుగుశాసనసభా నియోజకవర్గాలలో గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గంలోనివి, గుంటూరు లోక్‌సభా నియోజకవర్గంలో కూడా ప్రచారం ప్రారంభమైనది శ్రీ కొత్త రఘురామయ్య ఈ నియోజకవర్గంనుంచి పోటీ చేస్తున్నారు.

వజ్రకరూర్ సెంటర్ ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యవర్గము

వజ్రకరూరు, డిశంబర్ 22 • అనంతపురంజిల్లా, వజ్రకరూర్ ప్రాథమికోపాధ్యాయ సంఘం కార్యవర్గానికి క్రిందివారు ఎన్నికైనారు. శ్రీయుతులు పి పోతిరెడ్డి (అధ్యక్షులు), ఎ గురప్ప (ఉపాధ్యక్షులు), తిమోతి (కార్యదర్శి), సి క్రిష్ణప్ప(సహ కార్యదర్శి), కె తిప్పయ్య, దే రాజు, కె మహాదేవరావు, ఎం రామకృష్ణ,పర్తికార్జున, భాజా పీరా, శ్రీవరి వంకజప్ప



లికో హోటళ్లు నడిపేవారికి
స్వల్పముగా మరియు శుభ్రముగా నుంచును,
LECO
శక్తివంతముగల
గృహసంబంధమైన బొగ్గు
నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్,
నైవేలి-1

KAP
AUTO-PARTS
FORGINGS

OIL ENGINE FORGINGS
OF CRANKSHAFTS, CONNECTING RODS, LEVERS, CAMSHAFTS, etc.,
for PETER TYPE
VERTICAL HIGH SPEED ENGINE
& LISTER TYPE ENGINES
QUALITY PRODUCTS —
FOR ANY QUANTITIES PROMPT DELIVERIES REASONABLE RATES
Contact, Distributors —
UNITED AUTOMOBILES
431, Lamington Rd, Bombay-4 BR Phones 358119 351830
Sole Selling Agents •
AUTO & FORGING AGENCIES,
Akashdeep, French Bridge, Bombay-4 BR

1. నిర్మాణములోనున్న తెలుగు సినిమాలు జిల్లాల వారీగా కొనుటకు
2. క్రొత్త థియేటరులు సినిమా రంగములో ప్రవేశించుటకు
ఫిలిమ్స్ & ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్సు
విజయవాడ-2 మ వంద్రదింపండి
స్వల్ప పెట్టుబడితో సినిమా పరిశ్రమ

హాయిగా ఉండే పాదరక్షలు
బిఫిట్
మన్నిక గ్యారంటీ!

16—12—66 శుక్రవారం ఉదయం 11 గంటలకు ఇండియన్ బ్యాంకులో రు 1880-00లు డబ్బు కట్టమని శ్రీ కొండా వెంకటేశ్వరరావు అనబడే పైపోటోలోని వ్యక్తికి ఇచ్చినాము. అతను బ్యాంకికి డబ్బు జమచేయక ఇంతవరకు కనిపించలేదు. పైవ్యక్తిని మాకుకాని పోలీసులకు కాని అప్పగించినవారికి రూ.116/—లు బహుమతిఇవ్వబడును.
కె శ్రీ తాతారావు
శివాలయం వీధి, విజయవాడ—1

వారమునకు 1 లీటర్‌కు మించి రక్తమును త్రాగుచుండే శత్రువు


రక్తము శరీరమందలి కండరములకు ఆహారం-అది ఎంత అత్యధికంగా వుండునో, మనము అంత అత్యధిక ఆరోగ్యంగా వుంటాము కొంకి పురుగు అంటువ్యాధి పర్యవసానం రోజుకు 150 మి లీటర్లు గాని లేక వారమునకు 1 లీటర్‌కు మించి రక్తము నష్టమగుట సంభవనీయం.
పాదరక్షలు లేకుండా నడిచేటటువంటిన్ని, కొంకి పురుగు అంటు సోకియున్న నేలమీద ఆడేటటువంటి మరియు విరాధారంగా కూర్చునేటటువంటిన్ని పిల్లలు సులువుగా కొంకి పురుగు అంటుసోకే అవకాశమును కలిగించుకుంటారు. అది విద్య పెరుగుదలయందు కొరతపడే తీవ్రమైన పాలిపోయే రక్తహీనతను కలిగిస్తుంది. మేధాశక్తి పెంపుకు అవరోధకమై మృత్యువును సహితం తటస్థింపజేస్తుంది.
గర్భవతులైన తల్లుల సందర్భంలో, తమకు కావలసిన క్షేమ సౌకర్యములతోపాటు బిడ్డనింపబోయే బిడ్డ యొక్క శ్రేయస్సును అభిలషించవలసిన వారగుటవల్ల వారికి కొంకి పురుగుల మూలకంగా రక్తలోటు ప్రమాదకరం కాగలదు.
ఈ దిగువ చిహ్నములవల్ల శత్రువును గుర్తించండి
పాదరక్షలు లేని పాదములయొక్క చర్మమునకు తీవ్రమైన దురదలు మరియు మంటలెట్టుట శరీరమందు కొంకి పురుగులు ప్రవేశించినవనుకొనదగిన వ్రధమ చిహ్నములు.
కొంకి పురుగు రక్తమును త్రాగుచుండునపుడు ఇతర తీవ్రమైన చిహ్నములు కనిపించును. ఇవే. పాలిపోవుట: వాడిలిన చర్మం, శరీరములు పొడి అరియుండుట: నేత్రములందు లేతరోహిణత, అలసట మరియు పనియందు గాని లేక ఆటయందుగాని ఆసక్తి లేకపోవుట, కొద్ది శ్రమ అనంతరం ఊపిరాడకుండుట, గుండె దడ, ముఖము పొంగి ఉబ్బరించుట, పొత్తికడుపు కుండవలె పెరుగుట: ఎదలెగసి ఆకలి, పేగులందు వాయుపీడనం, మరియు ఇంచుమించు క్రమంతప్పిన వచుస జ్వరం.
మీ డాక్టరు సహాయము చేయును
మీకుగాని లేక మీ కుటుంబములో ఇంకెవరికి గాని కొంకి పురుగు అంటు చిహ్నములు కనిపించిన యదల తక్షణం మీ డాక్టరును సంప్రతించండి. ఆయన కొంకి పురుగుకు అధునాతనం మరియు గుణకరమైన ఒక్కటే-మోతాదు చికిత్సను నియమించుతారు-బర్రోస్ వెల్‌కమ్ లేబొరేటరీస్‌లో కనిపెట్టబడిన ఔషధం
కొంకి పురుగు చికిత్స నిమిత్తం తయారైన ఈ ఔషధం వ్యాధినెదుర్కొని నివారించే అనేక బర్రోస్ వెల్‌కమ్ వారి ప్రత్యేక ఔషధములలో నొకటి.

బర్రోస్ వెల్‌కమ్ & కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
'దేశమందలి వ్యాధినెదుర్కొనే రణరంగంలో తొడ్పడుచున్నారు.
Creative Unit-BW-12

శేషయ్యర్ జీవిత విశేషాలు: వీణ ధనమ్మ శతజయంతి

మద్రాసు, డిసెంబరు 22 డిసెంబరు 20వతేదీ వుదయం మద్రాసు మ్యూజిక్ అకాడమీవారి 40వ వార్షిక సభల సందర్భంలో విద్వాన్ పాల్‌ఘాట్ మణిఅయ్యర్ అధ్యక్షతన జరిగిన నిపుణుల సమావేశంలో మొదట మైలాపూర్ వాస్తవ్యులైన శ్రీ పి ఏ ఎస్ రాజశేఖరన్ దేవరనామాలను పాడి వినిపించారు ప్రక్క వాద్యాలు వైలిన్ శ్రీ కె వి తులసీరాం, మృదంగం శ్రీఎస్ రాజగోపాలన్ వాయించారు

తర్వాత ప్రొఫెసరు పి సాంబమూర్తి వాగ్గేయకారుడు నెల్లూరు శేషయ్యర్ (1846—1908)ను గురించి వుపన్యసించారు ఆయన తన వుపన్యాసంలో ఎన్నో విషయాలను తెలియచేశారు శేషయ్యర్ శిష్యుడైన సుబ్రహ్మణ్యశాస్త్రి దొరస్వామిఅయ్యర్ వద్దనే ప్రొఫెసర్ సాంబమూర్తి సంగీతం నేర్చుకున్నారు. శేషయ్యర్ త్యాగరాజుకు స్వయంగా శిష్యుడైనసుబ్బయ్యర్ కుమారుడు శేషయ్యర్ వాగ్గేయకారుడుమాత్రమే కాదు ఆయనకర్చ్చ రీలుకూడా చేస్తుండేవారు పాడుతూపాడుతూ మధ్యలో ఆయన కల్పనజతులను కల్పన స్వరాల పద్ధతిలో పాడేవారు ఆయన కీర్తనలలో అధమపక్షం రెండిటినీ అంతా పాడుతూవుండేవారు అని కేదారలోని 'నీవే నాజీవమని', బైరవిలోని'ఇకనన్ను' సామ, పూర్ణషడ్జ, గరుడధ్వని, మణిరంగు, నవలోజవంటి రాగాలలో ఆయన కీర్తనలు చేశారు ఆయన కీర్తనలు చేసిన అసాధారణ రాగాలలో ఒకటి మల్లికావసంత. ఇది మాయామాళవగౌళ జన్యం తిరువరియూర్ రామస్వామిఅయ్యర్ ఈయనకు శిష్యుడు ఈయన కీర్తనలను ఎక్కువగా నేర్చుకున్న వారిలో ఒకరు ముత్యాల్‌పేట కృష్ణన్ ఆలోజల్లో కృష్ణన్‌కు నాగస్వరవిద్యాంసునిగా పెద్దపీర వుండేది శేషయ్యర్ సుమారు 300 కీర్తనలు రచించారనటలోఇప్పుడు 150కీర్తనలకు తిక్కువలేకుండా దొరికాయి శేషయ్యర్ స్వహస్తంతో కీర్తనల వ్రాసిన వ్రాతప్రతిని కూడా ప్రొఫెసరు సాంబమూర్తి చూపించారు తర్వాత శ్రీమతి మందరీశీనివాస్ శేషయ్యర్ కృతులను పాడివినిపించారు మదిరంగులో ఒకవర్ణం, నాగస్వరవళ్ళ, కీరవాణిరాగాలలోను, మల్లికావసంత (సామరనిన నినిదవ మగిరిన)లో ఒకకృతిని, ధన్యోసి, వసంతరాగాలలో తిల్లానలు, నవరోజులో ఒకకృతిని ఆమెపాడారు శ్రీపాలక్కాడి కృష్ణన్ వైలిన్, శ్రీపండనల్లూర్ ఆర్ శ్రీనివాసన్ మృదంగం వాయించారు.

సభాధ్యక్షుడు ప్రొఫెసరు సాంబమూర్తి యొక్క పరిశోధనాకృషిని మెచ్చుకున్నారు శేషయ్యర్ వైరవిరాగంలో చేసినకృతి'ఇకనన్ను' తెంబైవైద్యనాథ భాగవతార్ ఎంతో విస్తరించి పాడేవారని ఆయన చెప్పారు

అకాడమీ మధ్యాహ్నభలు జరుపుకునేలోగ ప్రొఫెసరు సాంబమూర్తి అకాడమీకోసం శేషయ్యర్ కృతుల సంపుటి పొడవాటిని ప్రచురిస్తారని డాక్టర్ రాఘవన్ పేర్కొన్నారు.

అపూర్వ రాగమాలిక

తర్వాత వైలిన్ విద్వాంసుడు ఏ కె గనేశన్ అపూర్వమైన రాగమాలిక కొకదానినిహాయంగారు ఇది హిందోళాంభోజతో ప్రారంభమైంది ఈరాగమాలిక అయిదు తాళాలలో— శ్రీకం, వుధర, శంఖ, రాజ, విడల అయిదు ఖండాలలో —సూర్యాత, ఉపంగ, భాషంగ, శబ్ద, కవిత్వ, వేద ఒడింది ఇదిక్లిష్టమైన రాగమాలిక ఖండాలలో తాళాలు మారుస్తూంతోపాటు దీని తమిళ సాహిత్యంలో వివిధంగాల పేర్లు, జతులు కూడా వున్నాయి ఈ రచయిత తనన తాన 'ప్రవర్థ శ్రీమతికుమార' అని సంబోధించుకున్నారు కవిత్వభాగంలోభాషకూడా తెలుగులోకి మారిపోయింది దీనిలో మొత్తం 84 ఆవర్తములు వున్నాయి

సంగీతకళానిధి ముదికొండన్ వెంకటరామ అయ్యర్ ఈ యువక విద్వాంసునికి కృతజ్ఞతలు తెల్పారు. ఇది అపూర్వమైన, ముఖ్యమైన రచన అని,దీనిని సమర్థులైన వైలిన్ విద్వాంసులు నేర్చుకుని తగుపద్ధతిలో వాయిస్తే అప్పుడుదీనికి పూర్తి అందం వస్తుందని ఆయన అన్నారు.

వీణధనమ్మ జయంతి

డిసెంబరు 21వతేదీన జరిగిన విద్వాంసుల సమావేశాన్ని వీణధనమ్మాల్ స్మృతికి అంకితం చేశారు. మ్యూజిక్ అకాడమీ ఆమె శతజయంత్యుత్సవాన్ని జరిపింది

ధనమ్మచిత్రం, ఆమె వీణ, ఆమె వుపయోగించిన మరికొన్ని యితర వస్తువులను సమావేశంలో ప్రదర్శించారు

అకాడమీ ఈ సంగీతోత్సవాల సందర్భంలో వెలువర్చిన సావెనీర్‌లో ధనమ్మ ప్రత్యేకానుబంధాన్ని చేర్చారు సావెనీర్‌లో ఆమె, ఆమె కాలంనాటి సంగీత విద్వాంసులు, ఆమె గురువులు, ఆమె కుటుంబసభ్యుల తాలూకు అపురూపమైన చాయాచిత్రాలను పొందుపరిచారు

వీణ ధనమ్మ మనుమరాలు కుమారివేగవాహిని పాటతో ఈవుత్సవం ప్రారంభమైంది ఆమె వేగవాహినిరాగంలో దీక్షితార్ కృతి'వీణపుస్తక ధారిణీ'పాడారు వీణ ధనమ్మ రికార్డులు' మహిమతెలియ', ఘనరాగవంచకలో ఒక భాగం, తోడిరాగంలోనిది వేశారు

సభాధ్యక్షుడు శ్రీ పాల్‌ఘాట్ మణిఅయ్యర్ ధనమ్మ సంగీతంలోని శ్రేష్ఠతను మెచ్చుకున్నారు

సంగీతకళానిధి శ్